
మునిసిపాలిటీల్లో నేటి నుంచి

ప్రతీ రోజు ఒక చర్య-ఒక మార్పు

- కార్యక్రమం అమలుకు అధికారులు సిద్ధం
- 100 రోజుల పాటు నిర్వహణకు ఆదేశాలు 4

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



ఖమ్మం

KHAMMAM

సోమవారం, 2 జూన్ 2025



విద్యుత్ వెలుగుల్లో భద్రాద్రి కొత్తగూడెం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం



కాంతులీనుతున్న ఖమ్మం జిల్లా పరిషత్ భవనం

ఆవిర్భావం.. దేదీప్యమానం

- తెలంగాణ అవతరణ వేడుకలకు ఇరుజిల్లాల్లో ఏర్పాట్లు పూర్తి
- కలెక్టరేట్లు సహా అన్ని కార్యాలయాల ముస్తాబు
- ఖమ్మం పరేడ్ గ్రౌండ్, కొత్తగూడెం ప్రగతి మైదానంలో ఉత్సవాలు
- ప్రకాశం స్టేడియంలో సింగరేణి ఆధ్వర్యంలో కార్యక్రమాలు

5



రామాలయంలో భక్త జన సందోహం

భక్తజన భద్రాద్రి..

- రెండురోజుల్లో 25వేల మంది రామయ్య దర్శనం
- మూలవరులకు అభిషేకం, సువర్ణ పుష్పార్చన

భద్రాచలం, జూన్1(ఆంధ్రజ్యోతి): దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం భక్తజనంతో రద్దీగా మారింది. వేసవి సెలవులు ముగుస్తున్న నేపథ్యంలో శని, ఆదివారాల్లో భక్తుల తాకిడి అధికమైంది. ఈ రెండ్రోజుల్లో సుమారు 25 వేల మంది భక్తులు రామయ్యను దర్శించుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా తమిళనాడు, కర్ణాటక, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి భక్తులు భద్రాచలం వస్తున్నారు. దీంతో దేవస్థానం పరిధిలోని కాటేజీలు, సత్రాలు పూర్తిగా నిండిపోయాయి. అలాగే పట్టణంలోని వివిధ లాడ్జీల్లో కూడా గదులు దొరకని పరిస్థితి. కాగా ఈ రెండ్రోజుల్లో దేవస్థానానికి రూ.29లక్షలకు పైగా ఆదాయం సమకూరింది. ఇదిలా ఉండగా ఆదివారం కావటంతో భద్రాద్రి రామయ్య మూలవరులకు ఆర్జిత సేవగా అంతరాలయంలో అభిషేకం, సువర్ణ పుష్పార్చన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

రామాలయంలో అన్యమత ప్రచార కలకలం

- వివాదం రేపిన వస్త్రాల కౌంటర్‌లోని కవర్లు
- ఈవోకు భక్తుడి లిఖిత పూర్వక ఫిర్యాదు 5



2024 ఆగస్టు 15న సీతారామ ప్రాజెక్టును ప్రారంభించి పూజలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, చిత్రంలో మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఉత్తమ్

నెరవేరిన ఆశలు
అభివృద్ధిలో పరుగులు

- స్వరాష్ట్రంలో ఉమ్మడి జిల్లాలో ప్రగతి పురోగమనం
- 11ఏళ్ల ప్రస్థానంలో పూర్తయిన పనులెన్నో
- ఏడాదిన్నరగా ప్రత్యేక దృష్టి పెట్టిన కాంగ్రెస్ సర్కారు
- కృష్ణాకు గోదావరి జలాల అనుసంధానానికి విశేష కృషి
- ముమ్మరంగా పలు జాతీయ రహదారుల పనులు

నిధులు, నీళ్లు, నియామకాల నినాదంతో పోరాడిన సకల జనుల ఆశలు నెరవేరాయి. రాష్ట్ర ఆవిర్భావం జరిగి పదకొండేళ్లయింది. ఈ 11ఏళ్ల ప్రస్థానంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రగతిలో పరుగులు పెడుతోంది. ఇటు అభివృద్ధి పనుల్లో.. అటు సంక్షేమ పథకాల అమల్లో పురోగమిస్తోంది. గత తొమ్మిదనరేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధికి దీటుగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలోనూ నిధుల వరద.. పనుల వేగంతో సర్వత్రా సందడి కనిపిస్తోంది. ఉపముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థికశాఖమంత్రి భట్టి విక్రమార్కతోపాటు వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తమ తమ నియోజకవర్గాలతోపాటు ఉమ్మడి జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. సుదీర్ఘ సమస్యల పరిష్కారానికి వారు తీసుకుంటున్న చొరవతో.. రాష్ట్రంలోనే ఉమ్మడి ఖమ్మం ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటోంది.



ఖమ్మం, జూన్ 1 (ఆంధ్రజ్యోతిప్రతినిధి) : రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అటు బీఆర్ఎస్ ప్రభుత్వంలోను ఇటు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ జిల్లాలో అభివృద్ధికి అడుగులు వేగంగా పడుతున్నాయి. సాగు, తాగునీరు, విద్యావైద్యం, ఆర్ అండ్‌బీ, పంచాయతీరాజ్, పరిశ్రమలు లాంటి వాటికి నిధుల వరద పారుతుండగా.. మరోవైపు వినూత్నమైన సంక్షేమ పథకాలతో ప్రజలకు లబ్ధి చేకూరుతోంది.

గోదావరి, కృష్ణా అనుసంధానం..

గత ఏడాదిన్నరకాలంలో సీతారామసాగర్ ప్రధాన కాలువకు జూలూరుపాడు మండలం వినోబానగర్ నుంచి ఏన్కూరు వరకు సుమారు రూ.80కోట్లతో 9కి.మీ.వరకు ప్రత్యేక కెనాల్ తవ్వి గోదావరి జలాలను సాగర్ ఆయకట్టుకు మళ్లించి కృష్ణా జలాలకు అనుసంధానం చేశారు. ఏపీలో పట్టి సీమ తరహాలో తెలంగాణ పట్టిసీమగా ఈలింక్ కెనాల్ ఉపయోగపడింది. గతేడాది ఆగస్టు 15న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతులమీదుగా సీతారామ ఎత్తిపోతల ట్రయల్‌రన్ విజయవంతం చేసి ఆతర్వాత మంత్రి తుమ్మలతో లింక్‌కెనాల్‌నుంచి సాగర్ ఆయకట్టుకు నీరు వదిలారు. ఈ ఏడాది పూర్తిస్థాయిలో మూడు ఎత్తిపోతల పథకాలతో సాగర్ ఆయకట్టులోని వైరా రిజర్వాయర్‌కు చేరబోతున్నాయి. తద్వారా లక్షన్నర ఎకరాలకు నీరు అందనుంది. సీతారామ ప్రధాన కాలవ వెంట డిస్ట్రిబ్యూటరీ

(మిగతా 4వ పేజీలో)

మున్నేరు నుంచి పాలేరుకు లింక్

రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో పాలేరు రిజర్వాయర్‌కు మున్నేరు జలాలను తరలించేందుకు మరో లింక్‌కెనాల్‌ను మంజూరు చేయించారు. ఇందుకు ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించింది. గార్ల మండలం ములకనూరు నుంచి పాలేరు లింక్‌కెనాల్ వరకు రూ.102.92కోట్లతో టెండర్లు కోరారు. తద్వారా గ్రావిటీ ద్వారా మున్నేరు జలాలు, పాలేరు లింక్ కెనాల్ నుంచి రిజర్వాయర్‌కు చేరబోతున్నాయి. ఇది ఫలిస్తే మున్నేరు వరద జలాలు పాలేరు చేరి సాగర్ ఆయకట్టును సస్యశ్యామలం చేయనుంది. దీంతో సాగర్ ఆయకట్టుకు ఇటు గోదావరి, అటు మున్నేరు అనుసంధానం కానుంది.



ఫ్రూట్ మార్కెట్ కోసం షెడ్‌ను పరిశీలిస్తున్న మంత్రి తుమ్మల



అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న మంత్రి

నగరంలో హోల్‌సేల్ ఫ్రూట్ మార్కెట్

- త్వరలోనే ప్రారంభానికి చర్యలు చేపట్టండి
- అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయండి
- ఎన్నెస్పీ భూముల ఆక్రమణలపై దృష్టి పెట్టండి
- అధికారులకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలు
- రెవెన్యూ సదస్సుల నేపథ్యంలో ఖమ్మానికి రెండో తహసీల్దార్ పోస్టు మంజూరవనున్నట్టు వెల్లడి

ఖమ్మం, జూన్ 1 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : పండ్ల వ్యాపారుల అభ్యున్నతి, వినియోగదారుల సంక్షేమం కోసం ఖమ్మం నగరంలో హోల్‌సేల్ ఫ్రూట్ మార్కెట్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. తద్వారా ఖమ్మంలో పండ్ల వ్యాపారం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఆదివారం ఉదయం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ, నీటిపారుదల, ట్రాన్స్‌కో, కార్పొరేషన్, ఆర్‌అండ్‌బీ, జాతీయరహదారులు తదితర శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఖమ్మం నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. పట్టణంలో రెవెన్యూ సమస్యల నిర్వహణను దృష్టిలో పెట్టుకుని రెండో తహసీల్దార్ పోస్టు మంజూరు కాబోతోందని ఆయన వెల్లడించారు. ఖమ్మంలో మున్నేరుకు ఇరువైపులా నిర్మిస్తున్న వరద రక్షణ గోడలను క్రమపద్ధతిలో నిర్మించాలని, ప్రభుత్వ భూములున్న చోట వెడల్పుగా, ప్రైవేటు భూములున్నచోట దగ్గరగా నిర్మిస్తే వరద ప్రవాహంలో ఇబ్బందులు తలెత్తుతాయని సూచించారు. మున్నేరు కాంక్రీట్‌వాల్స్ నిర్మాణంలో నిపుణుల సూచనల మేరకు నిబంధనలు పాటించాలని, లేదంటే వరద సమయంలో కొత్త ముంపు సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని, నీటిపారుదల శాఖ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జాతీయ, రాష్ట్రీయ రహదారులకు సంబంధించి అభివృద్ధి పనులు నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఖమ్మంలో ఆర్‌అండ్‌బీ రహదారి వెంట ఉన్న ఎన్నెస్పీ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని, కొందరు తప్పుడు ఎన్‌వోసీలు తీసుకుని భూములు ఆక్రమించినట్టు ఫిర్యాదులున్నాయని, వీటిపై పూర్తిస్థాయిలో విచారణ చేసి ప్రభుత్వభూములు స్వాధీనం చేసుకోవాలని ఖమ్మం ఆర్డీవో, తహసీల్దార్‌కు సూచించారు. ఖమ్మంలో రెవెన్యూ సమస్యలు, ప్రజాసమస్యలను దృష్టిలో పెట్టుకుని రెండో తహసీల్దార్ పోస్టు త్వరలో మంజూరవుతుందని, ఇందుకు సంబంధించి రాష్ట్ర రెవెన్యూశాఖ అధికారులకు తెలియజేశామని మంత్రి తుమ్మల వివరించారు. అలాగే ఖమ్మంలో రోడ్లపైనే కొన్నిచోట్ల విద్యుత్ స్తంభాలున్నాయని, వాటిని తొలిగించాలని, అల్లీపురం ప్రాంతంలో కొందరి ఇళ్లకు విద్యుత్‌మీటర్లు లేవని.. వారికి విద్యుత్ మీటర్లు మంజూరుచేయాలని ట్రాన్స్‌కో అధికారులకు సూచించారు. అనంతరం ఖమ్మం 4వ డివిజన్ పరిధిలోని ఇండస్ట్రియల్ ఏరియాలో ఖాళీగా (మిగతా 4వ పేజీలో)



మలేరియాకు ముకుతాడు

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కేసులు నామమాత్రమే..
- అయినా మహమ్మారిపై సమరం తప్పదు
- ప్రారంభమైన మలేరియా మాసోత్సవాలు
- 15వ తేదీ నుంచి 160 గ్రామాల్లో స్ప్రేయింగ్

మన్యంలో మలేరియా మహమ్మారి విజృంభించకుండా భద్రాద్రి జిల్లా అధికారులు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి. దీంతో గతంలో కన్నా బాగా పాజిటివ్ కేసులు తగ్గిపోయాయి. అయినప్పటికీ ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా అధికారులు దోమల నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించారు.

వివరాలు : 4లో



జలాశయంలో ప్రతిపాదించిన అధునిక బోట్లు

పాలేరు పర్యాటకంపై పట్టింపేదీ?

- ప్రతిపాదనలకే పరిమితమైన మౌలిక సదుపాయాల కల్పన
- ఎనిమిది నెలలైనా కాగితాల్లోనే పనులు
- ముందుకు సాగని కొత్త సొబగుల ఏర్పాటు

కూసుమంచి, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లాకు స్వాగత ద్వారంగా.. అహ్లాదానికి మారుపేరుగా ఉన్న పాలేరు పర్యాటక కేంద్రానికి కొత్త సొబగులు ఏర్పాటు కలగానే మిగిలిపోతుంది. గత పదేళ్లుగా సౌకర్యాల లేమితో కొట్టుమిట్టాడుతున్న పార్క్ అభివృద్ధి, సదుపాయాల కల్పన నీటి మీద బుడగల్లానే మిగిలిపోతున్నాయి. సహజ సిద్ధ అందాలతో అనుభూతులు పంచేవిధంగా, వసతులు కల్పించి పర్యాటకులను ఆకర్షించేందుకు రూపొందించిన ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమయ్యాయి. పనులు ముందుకు సాగడం లేదు. అధికారులు పట్టించుకోకపోవడంతో.. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయారైందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఎనిమిది నెలలుగా కాగితాలకే పరిమితం

జిల్లా పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ.5కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం గతేడాది అక్టోబరు 16న జీవో నెంబరు 296ను జారీ చేసింది. ఈనిధులతో సరికొత్త అందాలతో అనుభూతులు పంచేవిధంగా పార్కుల్లో పచ్చిక బయళ్లు (గ్రీనరీ), పూల మొక్కలు, లైటింగ్ ఏర్పాటు, పార్కుల్లో కట్టే గేజ్ బోస్ మండపం, సైనేజ్ (సైన్ బోర్డులు), లాహిరి.. లాహిరి అంటూ నీటిపై విహరిస్తూ ఫుల్ ఎంజాయ్ చేసేవిధంగా అత్యాధునిక పార్టీబోట్లు, జెట్టీలు, స్పీడు బోట్లు, విశ్రాంతి తీసుకునేవిధంగా కాటేజీలు, రిసార్టులు, రెస్టారెంట్లు, సమాచారకేంద్రం ఇతరత్రాల ఏర్పాట్లు చేయనున్నారు. ఇందుకోసం పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ఆధ్వర్యంలో అధికారులు పాలేరు పర్యాటక ప్రాంతాన్ని సందర్శించి ఏఏ నిర్మాణాలు ఎలా చేయాలో పరిశీలించి వెళ్లారు. టెండర్లు ఖరారు కాకపోవడంతో ఆ ప్రణాలికలు కాగితాలకే పరిమతమయ్యాయి.

రూ.5కోట్లతో ప్రతిపాదించిన వసతులిలా..

పాలేరు పర్యాటక కేంద్రాన్ని రూ.5కోట్లతో అన్ని వసతులు కల్పించి పర్యాటకులకు విశేషంగా స్వాగతం పలికేలా అభివృద్ధి చేయాలని సంకల్పించారు. ఇక్కడ ఉన్న మూడు పార్కుల్లోనూ గ్రీనరీ పెంచేవిధంగా పచ్చిక బయళ్ల, రకరకాల పూలమొక్కలతో సుందరీకరించేలా ప్రతిపాదించారు. పిల్లల పార్కులో మళ్లీ అధునాతనంగా ఆట వస్తువులు ఏర్పాటు చేయనున్నారు. పాలేరు జలాశయంలో విహరిస్తూ ఎంజాయ్ చేసేలా అత్యాధునిక బోట్లు ఏర్పాటు చేయలని, హుస్సేన్‌సాగర్‌లో ఉన్న లాంచీ మాదిరిగా 60మంది విహరించే సామర్థ్యంతో పార్టీ బోట్లు, రెండు స్పీడ్‌బోట్లు, (మిగతా 4వ పేజీలో)

నేషనల్ నెట్‌బాల్‌లో మెరిసిన హారిణి

- హైస్కూల్ విద్యార్థినికి కాంస్య పతకం 4



విద్యార్థి ప్రాణం తీసిన సరదా



- కిన్నెరసాని మడుగులో మునిగి మృతి
- క్రీడలకు హాజరై తిరిగి వెళ్లే క్రమంలో ప్రమాదం

ఆళ్లపల్లి, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): సరదాకంటూ కిన్నెరసానివాగు మడుగులో మునిగి ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన ఆదివారం ఆళ్లపల్లి మండల కేంద్రంలో జరిగింది. లక్ష్మీదేవిపల్లి మండలం ప్రశాంత్‌నగర్ గ్రామ పంచాయతీకి చెందిన ఓ చిరుద్యోగి ఈసం అర్జున్ కుమారుడు దాన్విత్ అలియాస్ బిట్టు (11) కొత్తగూడేనికి చెందిన ఓ స్పోర్ట్స్ కోచ్ ద్వారా మరో 20మంది క్రీడాకారులతో కలిసి ఆళ్లపల్లి మండలం మర్కోడు వెళ్లాడు. ఆదివారం వారు మర్కోడు ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో వాలీబాల్, హాకీ, కబడ్డీ తదితర ఆటలాడారు. అనంతరం తిరుగు ప్రయాణంలో సరదాగా అనంతోగు, రాయిపాడు మధ్య కిన్నెరసాని వాగులోని నీటి మడుగులోకి దిగారు. ఈ క్రమంలో దాన్విత్ ఆ మడుగులోని నీటిలో మునిగాడు. దాంతో తోటి విద్యార్థులు గమనించి బటయకు తీయగా.. అప్పటికే స్పృహకోల్పోయాడు. వెంటనే ఆళ్లపల్లి పీహెచ్‌సీకి తరలించగా.. ప్రథమచికిత్స అనంతరం కొత్తగూడెం ఆస్పత్రికి తీసుకెళ్లారు. కానీ పరిస్థితి విషమించి దాన్విత్ మృతి చెందాడు.

నేషనల్ నెట్‌బాల్‌లో మెరిసిన హారిణి

» హైస్కూల్ విద్యార్థినికి కాంస్య పతకం



పతకంతో హారిణి

ఖమ్మం స్పోర్ట్స్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): మే 28వ తేదీ నుంచి 30 వరకు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగిన జాతీయస్థాయి ఫాస్ట్-5 నెట్‌బాల్ పోటీల్లో జిల్లాకు చెందిన బి. హారిణి సత్తా చాటి తృతీయ బహుమతి సాధించింది. ఖమ్మం రూరల్ మండలం పెద్ద వెంకటగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న హారిణి రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించి ఫాస్ట్-5 విభాగంలో కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా జాతీయ పోటీల్లో ప్రతిభ చూపిన ఆమెను డీవైఎస్‌వో సునీల్‌రెడ్డి, నెట్‌బాల్ సంఘం జిల్లా బాధ్యులు ఫణికుమార్, దీప్తి, రమణ, అఖిల్ అభినందించారు. భవిష్యలో రాణించి ఖమ్మం జిల్లాకు ఖ్యాతిని తీసుకురావాలని ఆకాంక్షించారు.

నేటి ప్రజావాణి రద్దు

ఖమ్మం కలెక్టరేట్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేస్తున్నట్లు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రి జిల్లాలో కూడా ప్రజావాణి రద్దయింది.

గతంలో కంటే మలేరియా పాజిటివ్ కేసులు నామమాత్రమే. ఆరేళ్లుగా క్రమక్రమంగా జిల్లాలో మలేరియా పాజిటివ్ కేసుల సంఖ్య తగ్గుముఖం పట్టింది. ఇది ఒక రకంగా ఏజెన్సీ జిల్లాకు ఆహ్వానించదగ్గ పరిణామమే. సాధారణంగా ఈ నెల వరకు 70 నుంచి 100 వరకు ఉండే మలేరియా పాజిటివ్ కేసులు ఈ ఏడాది ఇప్పటి వరకు 25 మాత్రమే ఉన్నాయని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. అయినా పొంచి ఉన్న మలేరియాను నిర్మూలించేందుకు సమరం తప్పదని స్పష్టం చేస్తున్నారు. ఈనెల 1వ తేదీ నుంచి 30 రోజుల పాటు మలేరియా మాసోత్సవాలు నిర్వహిస్తున్నారు.





మలేరియాకు ముకుతాడు

» భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కేసులు నామమాత్రమే..
» అయినా మహమ్మారిపై సమరం తప్పదు
» ప్రారంభమైన మలేరియా మాసోత్సవాలు
» 15వ తేదీ నుంచి 160 గ్రామాల్లో స్ప్రేయింగ్

భద్రాచలం, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): మలేరియా మాసోత్సవం సందర్భంగా ఇంటింటా సర్వేలు, మలేరియా, డెంగ్యూ నివారణ చర్యలపై క్షేత్రస్థాయిలో ప్రచార కళాజాతాలను వైద్య ఆరోగ్యశాఖలోని మలేరియా విభాగం నిర్వహించనుంది. ఇందుకోసం ఇప్పటికే ప్రణాళిక సిద్ధమైంది. జూన్ నెల నుంచి డిసెంబరు వరకు ప్రతి నెల ఏడో తేదీ నుంచి 17వ తేదీ వరకు ఇంటింటా జ్వర పీడితుల సర్వేను సైతం వైద్య సిబ్బంది నిర్వహించనున్నారు. ఛత్తీస్‌గఢ్, ఆంధ్రా, ఒడిసా నుంచి వచ్చే సైలెంట్ క్యారియర్స్‌తో మలేరియా కేసులు తెలంగాణలో ప్రబలే అవకాశం ఉంది. దీనిని గుర్తించిన అధికారులు క్షేత్రస్థాయిలో 27 పీహెచ్‌సీల పరిధిలో సర్వే నిర్వహించారు. మొత్తం 198 గ్రామాల్లో 32,918 మందికి పరీక్షలు నిర్వహించగా ఆరు పాజిటివ్ కేసులు వెలుగులోకి వచ్చాయి. గతంతో పోలిస్తే ఈ సంఖ్య అత్యల్పమని అధికారులు పేర్కొంటున్నారు.

15 తేదీ నుంచి 160 గ్రామాల్లో స్ప్రేయింగ్

మలేరియా మాసోత్సవాలు ప్రారంభమైన తరుణంలో 160 గ్రామాల్లో మలేరియా స్ప్రేయింగ్ నిర్వహించనున్నారు. వాస్తవానికి జిల్లా మలేరియా విభాగం అధికారులు ఏడు పీహెచ్‌సీల పరిధిలో 95 గ్రామాల్లో ఆల్ఫా సైఫర్ మైత్రిన్ (ఏసీఎం 5 శాతం) స్ప్రే చేయనున్నట్లు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపారు. అయితే గతంలో జిల్లాలో ఉన్న మలేరియా కేసులను ప్రాతిపదికగా తీసుకొని ఈసారి సైతం మరో మరో 65 గ్రామాల్లో స్ప్రేయింగ్ నిర్వహించాలని వారు సూచించారు. దీంతో 11 పీహెచ్‌సీల పరిధిలోని 14 సబ్ సెంటర్లలో 160 గ్రామాల్లో ఈ స్ప్రేయింగ్ నిర్వహించనుండగా 49,880మంది జనాభా ఈ స్ప్రే పరిధిలోకి రానున్నారు. ఈ స్ప్రే జూలై 30 వరకు సాగనుండగా రెండో విడత స్ప్రే ఆగస్టు 30 వరకు సాగనుంది. రెండు దఫాలు స్ప్రేయింగ్ నిర్వహించిన సిబ్బందికి రూ.15 లక్షలను వేతనాల రూపంలో చెల్లిస్తారు.



కిన్నెరసానిలో గంబూషియా చేపల టబ్బులు

గంబూషియా చేపలు సిద్ధం

మలేరియా నివారణకు ఎంతగానో ఉపయోగపడే గంబూషియా చేపలు ఇప్పటికే రెండు లక్షలు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. గతంలో భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో గంబూషియా చేపల పెంపకం కోసం చెరువు ఉండగా ఇటీవల దానిని పూడ్చి గించారు. ఈ క్రమంలో ఇటీవల కిన్నెరసానిలో రెండు టబ్బులను ప్రత్యేంగా నిర్మించడంతో అందులో చేపల పెంపకాన్ని చేపట్టారు. ఈ గంబూషియా చేపలను చెరువులు, మురుగు నీళ్లు ఉన్న చోట వదులుతారు. నిల్వ ఉన్న నీరు ఉన్న చోట డైఫ్లూ బెంజిరాన్ అనే పౌడర్‌ను ఒక ఎంఎల్ ఒక లీటరు నీటిలో కలిపి స్ప్రే చేయనున్నారు.

మునిసిపాలిటీల్లో నేటి నుంచి 'ప్రతీ రోజు ఒక చర్య-ఒక మార్పు'

» కార్యక్రమం అమలుకు అధికారులు సిద్ధం
» 100 రోజుల పాటు నిర్వహణకు ఆదేశాలు

సత్తుపల్లి, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): మునిసిపాలిటీల్లో సోమవారం నుంచి 100 రోజుల పాటు 'ప్రతి రోజూ ఒక చర్య-ఒక మార్పు' నినాదంతో కార్యక్రమాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు అధికారులు రాష్ట ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం నుంచి సెప్టెంబరు 10వ తేదీ వరకూ కార్యాచరణ రూపొందించి అమలుకు సన్నద్ధమయ్యారు. మునిసిపల్ ప్రాంతాలను నివాసయోగ్యమైన, స్థిరమైన, పర్యావరణ అనుకూల పట్టణాలుగా అభివృద్ధి చేయటం, పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన పట్టణంగా తయారు చేయటంతో పాటు విపత్తులను ఎదుర్కొనే సామర్థ్యం కలిగిన పట్టణాలుగా తీర్చి దిద్దాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఈ లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మునిసిపల్ పరిధిలోని అన్ని విభాగాల అధికారులు, వార్డు ఆఫీసర్ల నుంచి క్షేత్ర స్థాయి సిబ్బంది వరకూ భాగస్వాములు కానున్నారు.

100రోజుల ప్రణాళిక

ఈ కార్యక్రమం విజయవంతంలో భాగంగా సోమవారం ప్రతిజ్ఞతో మొదలై ప్రచార ప్రారంభం, ర్యాలీలు, ఇంటింటికీ చేరుకోవటం ద్వారా అవగాహన కల్పిస్తారు. వరద నీటి కాలువలను తొలగించటం, నీరు నిలిచిపోయే ప్రాంతాలను గుర్తించి తొలగించటం, చెత్త శుభ్రం చేయటం ఈ ప్రణాళికలో భాగం. గృహ స్థాయిలో చెత్త విభజన కంపోస్ట్, ఆడిట్ మద్దతు నిర్వహిస్తారు. మునిసిపాలిటీ పరిధిలో ఆస్తులను గుర్తించి భవన్ సర్వే నిర్వహించి అంచనా వేయని భవనాలను పన్ను పరిధిలోకి తేవాలని ప్రణాళికలో పొందుపరిచారు. క్లోరినేషన్ ద్వారా నీటి శుభ్రత, ఆయిల్ బాల్స్ వేయటం, గంబూషియా చేపలన వదలటం ద్వారా దోమల నియంత్రణ చేపట్టనున్నారు. వన మహోత్సవం, అవెన్యూ ప్లాంటేషన్, శ్రమదానం కార్యక్రమాలను ప్రోత్సహించటం, పట్టణంలోని కనీసం ఒక జంక్షన్, పార్కు అభివృద్ధి చేయాలనేది లక్ష్యం. కళాజాతా ద్వారా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించటం, పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నారు. స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలను ప్రోత్సహించాలని, కొత్త సంఘాలకు బ్యాంకులతో అనుసంధానం చేయటం 100 రోజుల ప్రణాళికలో ప్రధానంగా ఉన్నాయి.



తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు

» అమ్మా, నాన్న పిలుపునకు దూరమైన చిన్నారి హృదయాలు
» భర్తతో పాటు బిడ్డను పోగొట్టుకొని జీవన పోరాటం
» గత ఏడాది ఒకే కుటుంబంలో రోడ్డు ప్రమాదం మిగిల్చిన విషాద గాథ

విధి ఆడిన ఆటలో.. మారిన తలరాతలు

బోనకల్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): విధి వారిని వంచించింది. సంతోషంగా సాగిపోతున్న వారి జీవితాలలో తీరని విషాదాన్ని నింపింది. ఆలనా, పాలన చూసుకునే పేగు బంధం దూరం కావడంతో గుండెల నిండా మోయలేని భారంతో తల్లడిల్లుతున్న పసి హృదయాలు ఒకవైపు, భర్తతో పాటు బిడ్డను పోగొట్టుకొని తల్లడిల్లుతున్న ఓ తల్లి హృదయం మరోవైపు తీరని వేదనతో జీవన పోరాటం చేస్తున్నారు. ఒక్క రోడ్డు ప్రమాదం వారి జీవితాలను అతలాకుతలం చేసి, తీర్చలేని బాధను మిగిల్చింది. గత ఏడాది ఏప్రిల్ 26న జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోగా మిగిలిన వారు చేస్తున్న బతుకు పోరాట గాథ..

అమ్మా..నాన్న పిలుపుకు దూరమై..

బోనకల్ మండలం గోవిందాపురం(ఎల్) గ్రామానికి చెందిన నలమల చందర్‌రావు, మాణిక్యం దంపతులతో పాటు కుమారుడు కృష్ణంరాజు, కోడలు స్వర్ణ బతుకుదెరువు కోసం గత కొన్ని సంవత్సరాల క్రితం హైదరాబాద్‌కు వలస వెళ్లారు. అక్కడ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కుమార్తె నాగమణి, అల్లుడు శ్రీకాంత్ కూడా హైదరాబాద్‌లోనే ఉంటున్నారు. కృష్ణంరాజుకు ఇద్దరు కుమారులు కౌశిక్, కార్తీక్‌లు. నాగమణికి ఇద్దరు కుమార్తెలు లాస్య, లావణ్యలు. కుటుంబంలోని కొడుకు, కోడలు, బిడ్డ, అల్లుడు అందరూ పనులు చేసుకుంటూ పిల్లల ఆలనా పాలనను చూసుకునేవారు. కుటుంబ సభ్యులంతా ఒక్కచోటకు చేరుకొని సంతోషంగా గడిపేవారు. ఇలా సాగిపోతున్న క్రమంలో వారు పిల్లల మొక్కు తీర్చుకునేందుకుగత ఏడాది ఏప్రిల్ నెలలో అందరూ కలిసి కారులో విజయవాడలోని గుణదలకు బయలు దేరారు. కోదాడ వద్ద ఆగి ఉన్న లారీని ఢీ కొనడంతో ఆరుగురు మృతి చెందారు. చందర్‌రావు, మాణిక్యం, కృష్ణంరాజు, స్వర్ణలు చనిపోగా కౌశిక్, కార్తీక్ ప్రాణాలతో బయట పడ్డారు. కౌశిక్(8), కార్తీక్(6)లు అమ్మా..నాన్న పిలుపునకు దూరమయ్యారు. అమ్మమ్మ, తాతయ్యలు కూలీ పనులు చేసుకుంటూ వారిని చూసుకుంటున్నారు. వయస్సు మీద పడుతున్నా అన్ని కష్టాలను పంటి బిగువతో భరిస్తూ వారిని సాకుతున్నారు.

భర్తతో పాటు బిడ్డను పోగొట్టుకొని..

రోడ్డు ప్రమాద ఘటనలో తన భర్త శ్రీకాంత్‌తో పాటు బిడ్డ లాస్యను పోగొట్టుకున్న నాగమణి కూలి పనులు చేసుకుంటూ జీవన పోరాటం చేస్తుంది. ఉన్న ఒక్క బిడ్డ లావణ్యలోనే అన్ని చూసుకుంటూ బాధను దిగమింగుతోంది. కడుపేద కుటుంబ నేపథ్యం కావడంతో అష్టకష్టాలతోనే జీవన యానం సాగిస్తోంది. ఒకే కుటుంబంలో ఆరుగురు చనిపోయి తీర్చలేని బాధ వారిని వెంటాడతూనే ఉంది.



భర్తను కోల్పోయిన నాగమణి

పాలేరు పర్యాటకంపై.. పట్టింపేదీ?



పాలేరు పర్యాటక కేంద్రం

(3వ పేజీ తరువాయి)

కాళ్లతో తొక్కితే కదిలే పెడల్‌బోటు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. పర్యాటకులకు వసతి కల్పిస్తూ చెక్కలు, వెదురు, గడ్డి ఉపయోగించి నిర్మించే ఎకో రిసార్ట్ కాటేజీలు 10 నిర్మించాలని ప్రతిపాదించారు. పర్యాటకులకు నచ్చేవిధంగా మధురమైన రుచులతో భోజన సదుపాయం కోసం రెస్టారెంట్లు ఏర్పాటు చేయాలని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదించారు. అయితే ఈప్రతిపాదనలు ముందుకు కదలకపోవడంతో పురోగతి లేకుండా పోయింది.

పర్యాటక పనులు పూర్తయితే మరింత అభివృద్ధి

ఈప్రాంత పర్యాటకులు ఇతర రాష్ట్రాలకు, ప్రాంతాలకు వెళ్లి డబ్బులు వృథా చేసుకోకుండా ఇక్కడి పర్యాటక ప్రాంతాలను సందర్శించి ఉల్లాసాన్ని పొందేవిధంగా పాలేరును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలనుకున్నారు. ఇందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించారు. ఖమ్మం-సూర్యాపేట జాతీయ రహదారిపై ఉండటం, అదేవిధంగా కూసుమంచిలో కాకతీయుల కాలంనాటి గణపేశ్వరాలయం, జీళ్లచెరువులో వేంకటేశ్వర స్వామి ఆలయం ఉండటంతో పాలేరు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తే ఈప్రాంతం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

త్వరలోనే పనులకు టెండర్లు

సుమన్‌చక్రవర్తి,

ఖమ్మం జిల్లా పర్యాటకశాఖ అధికారి

పాలేరు పర్యాటక అభివృద్ధికి తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం రూ.5కోట్లు మంజూరు చేసింది. ఈనిధులతో పాలేరును సుందరీకరించడంతో పాటు, బోటింగ్ ఏర్పాటుకు ప్రణాళికలు పంపాం. దీనికి సంబంధించి రాష్ట్రస్థాయి అధికారుల బృందం పరిశీలించి వెళ్లింది. కానీ ఈలోపు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మిస్‌వరల్డ్ పోటీలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ పోటీలు టూరిజం కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్నందున, పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన పనులు ఆలస్యమయ్యాయి. త్వరలోనే పర్యాటక పనులకు టెండర్లు నిర్వహిస్తాం.

రాయితీపై ఫైబర్ గెడలు ఇప్పించండి

» మంత్రి తుమ్మలకు పామాయిల్ కూలీల వినతి



మంత్రి తుమ్మలకు వినతిపత్రం అందజేస్తున్న కూలీలు

దమ్మపేట, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): రాయితీపై పామాయిల్ గెలలు కోసే ఫైబర్ గెడలను ఇప్పించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును పామాయిల్ గెలలు కోసే కూలీలు కోరారు. ఆదివారం గండుగులపల్లిలో మంత్రి తుమ్మలను ఇంటివద్ద పామాయిల్ కూలీలు మంత్రిని కలసి వినతి పత్రాన్ని అందజేశారు. అల్యూమినియం గెడల వల్ల తరుచూ ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు జరుగుతున్నాయని, ఫైబర్ గెడలుతో ఈ ఇబ్బందిని అధిగమించవచ్చునని వినతి చేసారు. అయితే ఫైబర్ గెడల ధరలు మార్కెట్‌లో అత్యధిక ధరలు ఉన్నాయని, వాటిని స్వయంగా కొనుగోలు చేసే శక్తి తమకు లేదని, రాయితీపైన ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన మంత్రి తుమ్మల ఉద్యానశాఖ ద్వార 50శాతం రాయితీపై గెడలను ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పలు మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. కార్యక్రమంలో కొయ్యల అచుతరావు, మన్యం అప్పారావు, కాసాని నాగ ప్రసాద్, ఎర్ర వసంతరావు, మంగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నెరవేరిన ఆశలు.. అభివృద్ధిలో పరుగులు

(3వ పేజీ తరువాయి)

కెనాల్‌కు రూ.3500కోట్లతో ప్రతిపాదనలు జరిగాయి. సీతారామ నుంచి పాలేరు లింక్ కెనాల్ పనులు కూడా జరుగుతున్నాయి. రూ.15వేల కోట్లతో చేపట్టిన ఈ పనులను గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసింది. మంత్రి తుమ్మల చొరవతో ఈ ప్రాజెక్టు గాడిన పడింది. రూ.2,500కోట్లతో సీతమ్మసాగర్ బ్యారేజీ పనులతోపాటు జలవిద్యుత్ పనులు ప్రస్తుతం పర్యావరణ ట్రిబ్యునల్ ఆదేశాలతో నిలిచిపోయాయి. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు కళకళలాడుతున్నాయి. భక్తరామదాసు, పాలేరు ఎడమకాలువ ఆధునికీకరణ పనులతో పాలేరు నియోజకవర్గం సస్యశ్యామలంగా మారింది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత జిల్లా నుంచి రోడ్లుభవనాలశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తుమ్మల నాగేశ్వరరావు రూ.90కోట్లతో ప్రత్యేక దృష్టిపెట్టి భక్తరామదాసు పూర్తిచేయించారు. అలాగే కరువు మండలంగా ఉన్న రఘునాథపాలెం మండలాన్ని కూడా సస్యశ్యామలం చేసేందుకు రూ.60కోట్లతో మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని సంక్రాంతికి శంకుస్థాపనచేయించి ఉగాదినాటికి పూర్తిచేయించారు. ప్రస్తుతం ట్రయల్‌రన్ నడిచింది.

విద్యుత్ వెలుగులు

రాష్ట్రం ఏర్పడిన తర్వాత మణుగూరు, పినపాక మండలాల సరిహద్దున భద్రాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టును ఏర్పాటుచేశారు. మొత్తం నాలుగు యూనిట్లు పనులు పూర్తయ్యాయి. 1080మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌కు సుమారు రూ.8వేలకోట్లు ఖర్చయింది. 2015లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేసి పనులు పూర్తిచేయించారు. అలాగే పాల్వంచలో ఏడో యూనిట్‌ను 800మె.వా.విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంతో రూ.5250కోట్లు పనులు పూర్తిచేసి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. పారిశ్రామికంగా జిల్లా అభివృద్ధిలో ఈరెండు ప్రాజెక్టులు కీలకం. అలాగే దమ్మపేట మండలం అప్పారావుపేటలో ఆయిల్‌పాం పరిశ్రమను రూ. 100కోట్లతో ఏర్పాటు చేశారు. ఈ ఫ్యాక్టరీ రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచింది. అలాగే సత్తుపల్లి మండలంలోని బుగ్గపాడు వద్ద మెగాఫుడ్ పార్కు కూడా పూర్తయింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు సుమారు రూ.100కోట్లతో మెగాఫుడ్ పార్కు పూర్తి చేశారు. ఇటీవల వేంసూరు మండలంలో పామాయిల్ పరిశ్రమకు మంత్రి తుమ్మల శంకుస్థాపన చేశారు. కొణిజర్ల మండలంలో గోద్రేజ్ కంపెనీ పరిశ్రమ ఏర్పాటు చేయబోతుంది. ఉమ్మడి జిల్లాలో పామాయిల్ పరిశ్రమ మరింతగా అభివృద్ధి చెందబోతోంది.

తాగునీటి సమస్యకు కొంత పరిష్కారం

వేసవి వస్తుందంటే ఉమ్మడి జిల్లాలో గిరిజన గ్రామాలు, తండాల్లో తీవ్ర తాగునీటి సమస్య ఉండేది. నాటి బీఆర్‌ఎస్ హయాంలోని మిషన్‌భగీరథతో చాలా వరకు ఆ సమస్య పరిష్కారమైంది. గోదావరి, కృష్ణాజలాలను తాగునీటికి మళ్లించేందుకు మిషన్ భగీరథ ద్వారా పనులు చేపట్టారు. ప్రధాన ప్రాజెక్టు పనులుపూర్తికాగా ఇంటింటికి తాగునీరు అందించే కార్యక్రమాలు సాగుతున్నాయి. పాలేరు, వైరా ప్రాజెక్టులతో ఖమ్మం జిల్లాకు, మణుగూరులో గోదావరి ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి జిల్లాకు సుమారు రూ.4వేల కోట్లతో గోదావరి, కృష్ణా జలాలను మిషన్‌భగీరథ ద్వారా తాగునీటికి అందిస్తున్నారు. పైపులు నిర్మాణం సక్రమంగా లేకపోవడం, ఇంకా చాలా ఇళ్లకు కనెక్షన్లు ఇవ్వకపోవడం, ఓవర్‌హెడ్ ట్యాంకుల్లోకి నీరు వెళ్లకపోవడంతో పాత పద్ధతిలోనే ఎక్కువ గ్రామాలు నీరు సరఫరా అవుతోంది.

అభివృద్ధికి నోచుకోని భద్రాద్రి, జమలాపురం క్షేత్రాలు

తెలంగాణ వస్తే భద్రాచల ఆలయ అభివృద్ధికి రూ.100కోట్లు ఇస్తామని, జమలాపురం వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని తెలంగాణ తిరుపతి చేస్తామని అప్పటి సీఎం కేసీఆర్ హామీ ఇచ్చినా నెరవేరలేదు. ఈ రెండు దేవాలయాలకు నిధుల కేటాయింపు లేకపోవడంతో అభివృద్ధిలో అథమంగానే ఉన్నాయి. ఇక స్తంభాద్రి ఆలయ అభివృద్ధి కూడా అంతంతమాత్రంగానే ఉంది. భద్రాచలానికి ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి వచ్చి వెళ్లారు. భద్రాద్రి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. కానీ ఇవ్వలేదు. అలాగే భద్రాచలానికి ఆనుకుని ఉన్న యటపాక, పురుషోత్తపట్నం, కన్నాయిగూడెం, పిచుకులపాడు, గుండాల గ్రామ పంచాయతీలు ఏపీలోని మన్యం జిల్లాలో ఉన్నాయి. వీటిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కలిపితే భద్రాచలం అభివృద్ధి మరింత సాధ్యమవుతుందని, ఈ ఐదు పంచాయతీలు కలుపుతామని సీఎం రేవంత్‌రెడ్డి కూడా హామీ ఇచ్చారు.

కొత్తగూడేనికి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ

దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్తగూడేనికి ఎర్త్‌సైన్సు యూనివర్సిటీ మంజూరైంది. మంత్రి తుమ్మల చొరవతో యూనివర్సిటీ ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. పాలేరులో జేఎన్‌టీయూ కళాశాల ఏర్పాటు చేసినా పూర్తిస్థాయి భవనాలు లేవు. సిబ్బందినీ నియమించలేదు. మంత్రి పొంగులేటి చొరవ తీసుకుని రూ.100కోట్లపైగా నిధులు మంజూరు చేయించినా భవనాల పనులు ప్రారభం కాలేదు. పలు నియోజకవర్గాలకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు మంజూరయ్యాయి. కొత్తగూడెం, ఖమ్మంలో మెడికల్ కళాశాలల పనులుముమ్మరంగా సాగుతున్నాయి.

నత్తనడకన పర్యాటక పనులు

పాలేరు నుంచి పర్ణశాల వరకు పర్యాటక కారిడార్‌గా అభివృద్ధి చేయాలన్న ప్రతిపాదన రాష్ట్ర ఆవిర్భావం తర్వాత వచ్చినా కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం జిల్లా పర్యాటక రంగంపై ఫోకస్ పెట్టాల్సిన అవసరం ఉంది. పాలేరు రిజర్వాయర్, నేలకొండపల్లి బుద్ధ ప్రాజెక్టు, ఖమ్మం ఖిల్లా, వైరా రిజర్వాయర్, ఖమ్మం లకారం, వెలుగుమట్లఫారెస్టు పార్కు, కొత్తగూడెంలోని ఇండస్ట్రియల్ ప్రాంతం, భద్రాచలం రామాలయం, గోదావరి తీరం, పర్ణశాల, జమలాపురం దేవాలయాలు, ఇతర పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయాలన్న ప్రతిపాదన ఉంది. వీటి కోసం ప్రభుత్వం రూ.80కోట్లు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీచేసింది. ఇక ఖమ్మంఖిల్లాలో రోప్‌వేకు రూ.30కోట్లు మంజూరయ్యాయి. త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. అలాగే ఖమ్మంలో తీగల వంతెన పనులు, మున్నేరు రెండువైపులా వరద నివారణ గోడల నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

పకడ్బందీగా సంక్షేమపథకాల అమలు

ఏడాదిన్న కాలంగా ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరుగ్యారంటీల పథకాలతో పాటు రాజీవ్‌యువవికాసం, రైతుబంధు, రైతు బీమా, చేయూత తదితర పథకాలను పకడ్బందీగా అమలు చేస్తున్నారు. ఉమ్మడిజిల్లాలోని ప్రతీ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతున్నాయి.

జిల్లాకు అభివృద్ధి సొగసులు..

ఉమ్మడి రాష్ట్రంలోనే ఖమ్మం ఆధునికీకరణకు బీజాలు పడగా రాష్ట్ర విభజన తర్వాత నగరం మరింతగా విస్తరించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏర్పాటుతో కొత్తగూడెంపట్టణం కూడా రూపు మారిపోయింది. వీటితో పాటు సత్తుపల్లి, మధిర, పాల్వంచ, మణుగూరు, ఇల్లెందు, భద్రాచలం పట్టణాలు కూడా అభివృద్ధి చెందాయి. విశాలమైన రోడ్లు, డివైడర్లు, సెంట్రల్‌లైటింగ్ తదితర సదుపాయాలు సమకూరాయి. ప్రస్తుత వ్యవసాయశాఖ మంత్రి ఆనాటి రోడ్లు భవనాల శాఖ మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు చేసిన కృషితో ఉమ్మడి జిల్లాలో సుమారు రూ.8వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు సాగుతున్నాయి. ఖమ్మం-సూర్యాపేట హైవే పనులు పూర్తికాగా, ఖమ్మం-దేవరపల్లి, ఖమ్మం-సూర్యాపేట, ఖమ్మం- కురవి రహదారి పనులు నడుస్తున్నాయి. విజయవాడ-జగదల్‌పూర్ పనులు పూర్తికాగా భద్రాచలం రెండో వారధిని కూడా ఇటీవల ప్రారంభించారు. నాగపూర్ - అమరావతి రహదారి పనులు ప్రారంభం కాబోతున్నాయి. అయితే వైరా, కొత్తగూడెం, వైరా - బోనకల్, ఖమ్మం-బోనకల్ రహదారులను నాలుగులైన్లుగా విస్తరించాల్సిన అవసరం ఉంది. అలాగే ఖమ్మం - ఇల్లెందు రహదారిని కూడా నాలుగు లైన్ల రహదారిగా విస్తరించాల్సి ఉంది. పల్లిపాడునుంచి ఏన్కూరువెళ్లే రహదారిని డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేసే రవాణా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది. ఖమ్మం నగరంలో ఐటీహబ్‌ను గతంలోనే ఏర్పాటు చేయగా.. రెండో ఐటీహబ్ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఖమ్మం, కొత్తగూడెం అండర్ డ్రైనేజీ పనులు నిర్మిస్తున్నారు. కొత్తగూడెంకూడాకార్పొరేషన్‌గా అవతరించింది.

నగరంలో హోల్‌సేల్ ఫ్రూట్ మార్కెట్

(3వ పేజీ తరువాయి)

ఉన్న షెడ్లను మంత్రి తిలకించారు. షెడ్లను హోల్‌సేల్ ఫ్రూట్స్ మార్కెట్ ఏర్పాటుకు అవసరమైన పనులు చేపట్టాలని, ఖాళీ ప్రదేశం కూడా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఖమ్మం నాలుగో డివిజన్ ఖానాపురం హవేలీ ఇండస్ట్రియల్ ఏరియా పరిధిలో ఇల్లెందు ప్రధాన రహదారి పక్కన ఖాళీగా ఉన్న షెడ్లను పండ్ల మార్కెట్ కోసం ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఖమ్మం హోల్‌సేల్ ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటుద్వారా పండ్ల సరఫరా మరింత పెరుగుతుందని, రైతులకు కూడా ఇక్కడ ఫ్రూట్ మార్కెట్ సౌలభ్యంగా ఉంటుందని తెలిపారు. నిరుపయోగంగా ఉన్న ఈషెడ్లను ఫ్రూట్‌మార్కెట్‌కు కేటాయించడంతో రైతులకు కూడా మరింత ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మంత్రి తుమ్మల వెంట రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్డీవో నరసింహారావు, మార్కెటింగ్ శాఖ ఏడీ అలీమ్, ట్రాన్స్‌కో డీఈ రామారావు, ఆర్‌అండ్‌బీ ఈఈ యుగంధర్, ముదిగొండ సొసైటీ అధ్యక్షుడు ఎలగొండస్వామి, రైతు సంఘం నాయకులు నల్లమల వెంకటేశ్వరరావుతో పాటు పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పిద్దాం

» టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రచార జాత

అశ్వారావుపేట రూరల్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు పిలుపునిచ్చారు. ప్రభుత్వం బడుల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార జాతా ఆదివారం అశ్వారావుపేటలో నిర్వహించారు. పట్టణంలోని పలు ప్రధాన సెంటర్లలో కరపత్రాలు పంపిణీ చేసి మాట్లాడారు. నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయులు, తరగతి గదులు, ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులు వాటిని గమనించి పిల్లలను తమ ఊరిలోనే చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని కోరారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు.విద్యార్థుల సమగ్ర వికాశానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడతాయని వివరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు వరలక్ష్మీ, జిల్లా కార్యదర్శి కృష్ణారావు, ఆర్.రమేశ్‌కుమార్, జిల్లా నాయకులు రాజేశ్వరావు, కొండలరావు, వెంకటేశ్వర్లు, సురేశ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

» సింగరేణి సీఎండీ బలరాం



మొక్కను నాటుతున్న సింగరేణి సీఎండీ బలరాం

రుద్రంపూర్, (సింగరేణి), జూన్ 1 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం కోసం సమష్టి కృషి జరపాలని సింగరేణి సీఎండీ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం పిలుపునిచ్చారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక గౌతంఖని ఓపెన్‌కాస్టు డంప్‌యార్డులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలోని ఖాళీ స్థలాల్లో మొక్కలను నాటేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానంగా సింగరేణి కార్యాలయాలు, కార్మిక ప్రాంతాల్లో రకరకాల పండ్ల మొక్కలను పెంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మొక్కలు పెంపకం ద్వార ప్రకృతిని కాపాడే వారమవుతావుతామని తెలిపారు. ప్రతి వ్యక్తి మొక్కలను నాటడం బాధ్యతగా స్వీకరించాలని కోరారు. సింగరేణి ఆధ్వర్యంలో నూతనంగా ప్రారంభించి జనసింధువు - నీటి బింధువు కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియాలో 8చెరువులకు పూడిక తీయాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు ఎల్‌వి. సూర్యానారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లు, ఫారెస్ట్ ఎన్విరాల్‌మెంట్ అడ్వైజర్ మోహన చంద్ర, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజరు షాలెం రాజు, సైదులు, రమేష్, సూర్యనారాయణ, జీవీ. కోటిరెడ్డి, సుమలత, రామకృష్ణ, శివకేశవరావు, జీకేఓసీ మేనేజరు రామచంద్రమురళీ, ఐటీ మేనేజరు శేష శ్రీ, రజాక్, గట్టయ్య, నర్సింహారావు, సకినాల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆవిర్భావ ఆకాంక్ష నెరవేరలేదు

» మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

ఖమ్మం సంక్షేమ విభాగం, జూన్ 1(ఆంధ్రజ్యోతి): అమరవీరుల ప్రాణ త్యాగాలతో ఆవిర్భావం జరిగిన తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష నెరవేరలేదని సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య విమర్శించారు. ఆదివారం ఖమ్మం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం అనేక దశాబ్దులుగా తెలంగాణ ప్రజలు పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చిన పాలకులు 11 ఏళ్లుగా ప్రజల ఆకాంక్షల మేరకు పరిపాలన చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆవుల అశోక్, నాయకులు ఝాన్సీ, కోట్లేటి నాగేశ్వరరావు, శిరమణ, మంగతాయి, శోభ, కే శ్రీను, ఆజాద్, రాకేష్, తేజా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

ఆవిర్భావం.. దేదీప్యమానం

» తెలంగాణ అవతరణ వేడుకలకు ఇరు జిల్లాల్లో ఏర్పాట్లు పూర్తి
» కలెక్టరేట్లు సహా అన్ని కార్యాలయాల ముస్తాబు
» ఖమ్మం పరేడ్ గ్రౌండ్, కొత్తగూడెం ప్రగతి మైదాన్‌లో ఉత్సవాలు

ఖమ్మం కలెక్టరేట్ / కొత్తగూడెం టౌన్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఇరు జిల్లాలు ముస్తాబయ్యాయి. సోమవారం ఉదయం 10గంటలకు ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జాతీయజెండాను ఆవిష్కరిస్తారు. అనంతరం జిల్లా ప్రగతిపై కలెక్టర్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఆ తర్వాత సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలకు జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. జిల్లా పరిషత్ కార్యాలయాన్ని, జిల్లా ఆస్పత్రిని విద్యుత్ దీపాలతో అలంకరించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఆవిర్భావ వేడుకలకు ముస్తాబు చేశారు. నగరంలో ప్రధాన సెంటర్లను కూడా విద్యుత్ దీపాలతో అలంకరించారు.

నియోజకవర్గాల వారీగా సాయంత్రం వేడుకలు : ఖమ్మం కలెక్టర్

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం సాయంత్రం 4.00 గంటలకు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా జరిగే సాయంత్రం వేడుకలను ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు విజయవంతం చేయాలని ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే లేదా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరుగుతాయన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో రాణి ఫంక్షన్ హాల్, వైరాకు సంబంధించి మధిర రోడ్డులోని కమ్మవారి కళ్యాణ మండపం, మధిరలో రిక్రియేషన్ క్లబ్, ఖమ్మంలో భక్తరామదాసు కళాక్షేత్రం, పాలేరుకు సంబంధించి టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్‌లో వేడుకలు జరుగుతాయని కలెక్టర్ వెల్లడించారు.



ముస్తాబైన సింగరేణి ప్రకాశం స్టేడియం

ముస్తాబైన కొత్తగూడెం ప్రకాశం గ్రౌండ్, ప్రగతి మైదాన్

రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు కొత్తగూడెం పట్టణంలోని ప్రకాశంస్టేడియం గ్రౌండ్, ప్రగతిమైదాన్ ముస్తాబయ్యాయి. ప్రగతిమైదాన్‌లో నిర్వహించే కార్యక్రమానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై జాతీయ పతాకావిష్కరణ చేయనుండగా.. సింగరేణి ఆధ్వర్యంలో ప్రకాశంగ్రౌండ్‌లో నిర్వహించే కార్యక్రమానికి సీఎండీ ఎన్.బలరాం హాజరవుతారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రగతిమైదాన్‌లో స్టాళ్లను ఏర్పాటు చేశారు. అలాగే ఈ ఏడాదిలో వివిధ ప్రభుత్వ విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు, సిబ్బందికి అవార్డులను అందజేయనున్నారు. సింగరేణిలో సంస్థకు ఉత్తమ సేవలు అందించిన కార్మికులకు, ఉద్యోగులకు అవార్డులు అందిస్తారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సింగరేణి యాజమాన్యం ఏర్పాట్లు చేసింది. అలాగే జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన కూడళ్లతో పాటు సింగరేణి ప్రధాన కార్యాలయం, మైన్స్ డిపార్టుమెంట్ భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. బస్టాండ్‌సెంటరులోని తెలంగాణ అమరవీరుల స్థూపం, ప్రగతిమైదానంలో ఉన్న అమరవీరుల స్తూపాలను పూలమాలలతో అలంకరించారు.



సిద్ధమైన ఖమ్మం పరేడ్ గ్రౌండ్

ఖమ్మం జిల్లాలో 12మంది, భద్రాద్రి జిల్లాలో 22మంది పోలీసులకు సేవా పతకాలు

ఖమ్మం, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పలువురు పోలీసు అధికారులకు సేవాపతకాలను ప్రకటించింది. ఆ జాబితాలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలో 12 మంది అధికారులు, సిబ్బంది, భద్రాద్రి జిల్లా నుంచి 22మందిని ఎంపిక చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఖమ్మం అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ జి. ప్రసాదరావు, ఖమ్మం త్రీటౌన్‌లో పనిచేస్తున్న ఏఎస్సై ఎస్‌వీ చంద్ర కళాధర్ రావు, ఇంటిలిజెన్స్ ఎస్సై ఎండీ అక్తర్ పాషాకు ఉత్తమ సేవా పతకాలు లభించాయి. వారితోపాటు ఆర్‌ఎస్‌ఐగా పనిచేస్తున్న డి. వేణుగోపాల్ రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లుగా పనిచేస్తున్న వారిలో ఎస్‌బీలో ఉన్న ఎస్‌కె అబ్దుల్ హమీద్, ఎస్‌డీ గౌస్, మధిర టౌన్ పోలీస్ స్టేషన్ వర్టికల్స్‌కు (ప్రస్తుతం బూర్గంపాడు పోలీస్‌స్టేషన్) చెందిన కె.బుల్లయ్య, మధిర రూరల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఆర్.కాళహస్తి, వీఆర్‌లో పనిచేస్తున్న ఎస్‌కె మన్సూర్ అలీ, డీటీసీలో పనిచేస్తున్న బి.నరసింహారావు, సత్తుపల్లి పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ ఎం.శ్రీనివాసరావు, సత్తుపల్లి 15వ బెటాలియన్‌కు చెందిన ఆర్‌ఎస్‌ఐ డి.లక్ష్మణ్‌కు సేవా పతకాలు దక్కాయి.

కొత్తగూడెంలో....

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్ (ఆంధ్రజ్యోతి): భద్రాద్రి జిల్లాకు సంబంధించి నాలుగో కేటగిరీలో తొమ్మిది మందికి తెలంగాణ కఠిన సేవా పతకం, ఐదో క్యాటగిరిలో 13మందికి తెలంగాణ సేవా పతకం మొత్తం 22 మందికి అవార్డులు దక్కాయి.

భద్రాద్రి ఆర్ఐ షేక్ లాల్ బాబు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఓ.సుధాకర్ , గుండాల సీఐ ఎల్.రవీందర్, చర్ల కానిస్టేబుళ్లు జి.సైదులు, పి.సుమన్, కరగూడెం కానిస్టేబుల్ బాణోత్ బాలాజీ, స్పెషల్‌పార్టీ కానిస్టేబుళ్ల తొర్తి వీరబాబు, కాలెపు దిలీప్, ఏడూళ్ల బయ్యారం కానిస్టేబుల్ డి.నాగేష్‌కు కఠిన సేవా పతకం దక్కింది. డీసీఆర్బీ డీఎస్పీ ఎస్.మల్లయ్యస్వామి, చంద్రుగొండ ఏఎస్ఐ కాలి పాపయ్య, డీఎస్బీ ఏఎస్ఐ టి.ప్రసాదరావు, ఆళ్లపల్లి ఏఎస్ఐ సిహెచ్.వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ట్రాఫిక్ ఏఎస్ఐ సయ్యద్ రఫీ అహ్మద్, పాల్వంచ మహిళా ఏఎస్ఐ కె.కస్తూరి, కొత్తగూడెం వన్‌టౌన్ హెడ్‌కానిస్టేబుల్ టి.బాలరామరాజు, కొత్తగూడెం టుటౌన్ హెడ్ కానిస్టేబుల్ టి.వెంకటేశ్వర్లు, ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ బి.వెంకటేశ్వర్లు, ఆళ్లపల్లి హెడ్‌కానిస్టేబుల్ ఎం.కృష్ణమూర్తి, డీఏఆర్ హెడ్ కానిస్టేబుల్ బి.చంద్ర.. మొత్తం 12 మంది సేవ పతకం పొందిన వారిలో ఉన్నారు. అదేవిధంగా ఆరో బెటాలియన్‌లోని ఆర్‌ఎస్‌ఐ ఎస్‌కె.లాల్‌సాహెబ్‌ను కూడా సేవా పతకం వరించింది. ఈ సందర్భంగా వీరందరికీ భద్రాద్రి ఎస్పీ రోహిత్‌రాజు, పోలీస్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

తగ్గిన పామాయిల్ గెలల ధర

అశ్వారావుపేట, జూన్ 1(ఆంధ్రజ్యోతి): మే నెలకు పామాయిల్ గెలల ధర టన్ను రూ.18,748లు నిర్ణయించినట్లు ఆయిల్‌ఫెడ్ అధికారులు వెల్లడించారు. గత నెలలలో టన్ను ధర రూ.20,058లు ఉండగా, ఈనెల ఏకంగా టన్ను ఒక్కంటికి రూ.1,310లు తగ్గింది. దీంతో టన్ను ధర రూ.18,748కి చేరింది. సహజంగా పామాయిల్ గెలల సీజన్ ప్రారంభమయ్యే సమయం ఇది. ఇప్పటి వరకు పామాయిల్ గెలల ధర బాగానే ఉన్నప్పటికీ అత్యధికంగా గెలల దిగుబడి వచ్చే సమయానికి గెలల ధర తగ్గుతుండటంతో రైతుల్లో నిరాశవ్యక్తం అవుతుంది. దీనికి తోడు తాజాగా కేంద్ర ప్రభుత్వం 27.5శాతంగా ఉన్న దిగుమతి సుంకాన్ని 17.5శాతానికి తగ్గించడంతో వచ్చే నెల నుంచి దిగుమతి సుంకం ప్రభావంగా కూడా గెలల ధరపై ఉండే అవకాశాలున్నాయనే ఆందోళన వ్యక్తం అవుతుంది. ఈ నేపథ్యంలో కేంద్రం క్రూడాయిల్‌పై దిగుమతి సుంకాన్ని తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని తగ్గించి రైతులను ఆదుకోవాలనే డిమాండ్ వ్యక్తం అవుతుంది.

రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో భద్రాద్రి క్రీడాకారుల ప్రతిభ

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, జూన్1(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్-2025 పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటారు. ఆదివారం సికింద్రాబాద్ జిఖాన్ క్రీడా మైదానంలో ముగిసిన ఈ పోటీల్లో 24 మంది క్రీడాకారులు భద్రాద్రి జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహించగా నాలుగు పతకాలు వరించాయి. వీటిలో మూడు బంగారు, ఒక కాంస్యం పతకాలు సాధించినట్లు భద్రాద్రి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.మహీధర్ తెలిపారు. వీరిలో కొత్తగూడెంకు చెందిన సిహెచ్.కృతిక షాట్ పుట్ విభాగంలో బంగారు పతకం, భద్రాచలంకు చెందిన టి.అవంతికబాల్‌త్రో విభాగంలో బంగారు పతకం , బి.పృద్వీక జావెలిన్ త్రో విభాగంలో బంగారు పతకం , బి.స్వాతి 300 మీటర్ల పరుగు పందెం విభాగంలో కాంస్యం పతకం సాధించారు. ఈ సందర్భంగా భద్రాద్రి జిల్లా యువజన క్రీడల అధికారి ఎం.పరందామరెడ్డి, రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ కె.సారంగపాణి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జి.యుగంధర్‌రెడ్డి, కార్యదర్శి రాజేంద్రప్రసాద్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాదాకృష్ణ, కోచ్‌లు డి.మల్లిఖార్జున్, జె.నాగరాజు, గిరి ప్రసాద్‌లు పతకాలు సాధించిన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



చికిత్సపొందుతూ మహిళ మృతి

దమ్మపేట, జూన్1(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందారు. ఖమ్మం జిల్లా, వేంసూరు మండలం, అడవిరామన్నపాలేనికి చెందిన ప్రభావతి, భర్త గణపతి ద్విచ క్రవాహనంపై సత్తుపల్లి వైపుకు వెళుతున్నారు. ఈక్రమంలో మండల పరిధిలోని గున్నేపల్లి సమీపంలో వెనుక నుంచి అతివేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రభావతి తీవ్ర గాయాలపాలయ్యారు. ఈమెను ఖమ్మం తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్టు ఎస్ఐ సాయి కిషోర్‌రెడ్డి తెలిపారు.

నీటిగుంతలో మృతదేహం

దుమ్ముగూడెం జూన్ 1 (ఆంధ్రజ్యోతి):మండల పరిధిలోని ఆంధ్రకేసరి కాలనీ పెట్రోలు బంకు సమీపాన ప్రధాన రహదారి కల్వర్టు ప్రక్కన నీటిగుంతలో గుర్తు తెలియని మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. మృతదేహం పూర్తిగా ఉబ్బిపోయి గుర్తు పట్టలేని స్థితిలో ఉంది. మృతుడు చర్లకు చెందిన వ్యక్తిగా పోలీసులు అనుమానిస్తున్నారు. మద్యం మత్తులో కల్వర్టుపై నిద్రించగాప్రమాదవశాత్తూ నీటి గుంతలో పడి మృతిచెంది ఉంటాడని భావిస్తున్నారు. సీఐ అశోక్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

ఖమ్మంఖానాపురంహవేలీ, జూన్1(ఆంధ్రజ్యోతి): ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌పై ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న వ్యక్తిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని ఖానాపురంహవేలి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ రవి తెలిపారు. ఆదివారం ఖమ్మం అర్బన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొత్తగుడెంలోని ఓవ్యక్తి లేజర్ 247 క్లాబ్ సైట్‌లో ఐపీఎల్ మ్యాచ్‌పై బెట్టింగ్ పెట్టారని సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి బెట్టింగ్ పెట్టిన రూ.4వేలతోపాటు మొత్తం రూ.32 వేలు ఆన్‌లైన్ ద్వారా బెట్టింగ్ లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. ఆన్‌లైన్‌లో డబ్బులు పెట్టి బెట్టింగ్ ఆడుతున్నట్లు ఒప్పుకున్నట్లు చెప్పారు.

పోలీసు అధికారులకు సీపీ అభినందన

ఖమ్మం ఖానాపురంహవేలి, జూన్ 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్రఅవతరణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం పోలీసులకు సేవా పథకాలను ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అడిషనల్ డీసీపీలాఅండ్ ఆర్డర్ జి. ప్రసాద్‌రావు, ఖమ్మం త్రీటౌన్ ఏఎస్ఐ చక్రకళాధర్‌రావులకు ఉత్తమ సేవా పథకం లభించటంతో వారిని పోలీస్ కమీషనర్ సునిల్ దత్ ఆదివారం ఒక ప్రకటనలో అభినందించారు. వారితో పాటు మరో ఎనిమిదిమంది పోలీస్ అధికారులకు సేవా పథకాలు అభించగా, సీపీ అభినందించారు.

మైనర్‌పై వివాహితుడి లైంగిక దాడి

గర్భం దాల్చిన గిరిజన బాలిక..
పురిటినొప్పులతో వెలుగులోకి
నిందితుడిపై పోక్సో కేసు

అశ్వారావుపేట రూరల్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి) : ఓ గొత్తికోయ గిరిజన బాలికపై ఓ వివాహితుడు లైంగిక దాడికి పాల్పడగా.. గర్భం దాల్చిన సదరు బాలికకు పురిటి నొప్పులు రావడంతో విషయం వెలుగులోకి వచ్చింది. భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండల పరిధిలోని ఓ గొత్తికోయ గూడెంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు శనివారం రాత్రి కేసు నమోదు చేశారు. ఎస్ఐ యయాతిరాజు తెలిపిన వివరాల ప్రకారం.. అశ్వారావుపేట మండలంలోని ఓ మారుమూల గిరిజన గ్రామానికి చెందిన 14ఏళ్ల గొత్తికోయ బాలికపై అదే గ్రామానికి, అదే సామాజికవర్గానికి చెందిన 28 ఏళ్ల మడకం శిరమయ్య అనే వ్యక్తి తొమ్మిది నెలల క్రితం కూలిపనులకు మరో ప్రాంతానికి వెళ్లిన సమయంలో లైంగిక దాడి చేశాడు. ఈ క్రమంలో సదరు బాలిక గర్భం దాల్చగా ఏడు నెలల తరువాత విషయం తల్లిదండ్రులకు తెలిసింది. కానీ ఆమె కుటుంబసభ్యులు విషయాన్ని గోప్యంగా ఉంచారు. చివరకు సదరు బాలికకు శనివారం పురిటినొప్పులు రాగా.. ఆమెను కుటుంబసభ్యులు అశ్వారావుపేట ఆసుపత్రికి తరలించారు. ప్రసవ సమయంలో భర్త అంగీకారంకావాలని వైద్యులు అగడంతో.. కుటుంబసభ్యులు జరిగిన విషయాన్ని వైద్యులకు తెలిపారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఆసుపత్రికి వెళ్లి వివరాలు సేకరించారు. అనంతరం సదరు బాలికను కొత్తగూడెం తరలించగా ఆమెను అక్కడి వైద్యులు అబ్జర్వేషన్‌లో ఉంచారు. ఇదే విషయంపై ఐసీడీఎస్ సూపర్ వైజర్ సౌజన్య ఫిర్యాదు మేరకు శిరమయ్యపై పోక్సో కేసు నమోదు చేశామని ఎస్ఐ యయాతిరాజు వివరించారు.

రామాలయంలో అన్యమత ప్రచార కలకలం

» వివాదం రేపిన వస్త్రాల కౌంటర్‌లోని కవర్లు
» భద్రాద్రి ఈవోకు లిఖిత పూర్వక ఫిర్యాదు చేసిన భక్తుడు
» కాంట్రాక్టరుకు నోటీసు జారీ



శేష వస్త్రాల విక్రయ కౌంటర్ ఇదే

భద్రాచలం, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): భద్రాచలం సీతారామచం ద్రస్వామి దేవస్థానంలోని శేష వస్త్రాల విక్రయ కౌంటర్‌లో అన్యమత ప్రచారానికి సంబంధించిన కవరు (సంచి)ని ఓ భక్తుడి చేతికి ఇవ్వడం కలకలం సృష్టించింది. గుంటూరుకు చెందిన మేళ్లచెరువు జనార్దనరావు అనే భక్తుడు ఆదివారం తమ కుటుంబ సభ్యులతో సీతారామచంద్రుల దర్శనం చేసుకున్నారు. తిరిగి వెళ్లే సమయంలో శేష వస్త్రాల విక్రయ కౌంటర్‌లో రెండు చీరలతో పాటు ఇతరత్రా వస్త్రాలను కొనుగోలు చేశారు. ఆ వస్త్రాలను రెండు కవర్లలో పెట్టి ఇవ్వగా ఆ కవర్లపై హిందూయేతర మతానికి సంబంధించిన వాక్యాలు ముద్రించి ఉండగా.. వాటిని చూసిన ఆ భక్తుడు, అతడి కుటుంబసభ్యులు అవాక్కయ్యారు. దీనిపై వారుఆనిర్వాహకులను ప్రశ్నించినట్లు తెలిసింది. అనంతరం జనార్దనరావు ఈ ఘటనపై భద్రాద్రి దేవస్థానం ఈవో ఎల్.రమాదేవికి అందజేసిన లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన చాలా దురదృష్టకరమని, దేవస్థానంలో ఈ విధమైన అన్యమత ప్రచారం జరకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆయన ఈవోను ఆఫిర్యాదులో కోరారు.

కాంట్రాక్టరుకు నోటీసు జారీ

శేష వస్త్రాల విక్రయ కౌంటర్‌లో అన్యమత ప్రచారానికి సంబంధించిన కవర్ల ఘటన వెలుగులోకి రావడం, ఈ విషయంపై ఈవోకు ఫిర్యాదు అందడంతో.. స్పందించిన ఈవో తమ సిబ్బందితో అక్కడికి వెళ్లి తనిఖీలు నిర్వహించారు. కౌంటర్‌లో మరికొన్నిఅన్యమత ప్రచార కవర్లు కూడా లభ్యమైనట్లు సమాచారం. దీంతో సంబంధిత శేష వస్త్రాల విక్రయ కాంట్రాక్టరు ఎస్‌వీసీహెచ్ సుబ్బారావుకు నోటీసు జారీ చేసి వివరణ ఇవ్వాలని ఆదేశించారు.

ఘటనపై దేవాదాయశాఖ కమిషనర్ ఆరా

భద్రాచలంలోని రామాలయంలో అన్యమత ప్రచారానికి సంబంధించిన కవర్ల ఘటన వెలుగులోకి రావటంతో దేవాదయశాఖ కమిషనర్ ఎస్ వెంకట్రావ్ ఆరా తీశారు. భద్రాచలం దేవస్థానం ఈవో ఎల్.రమాదేవికి ఫోన్ చేశారు. ఈ క్రమంలో జరిగిన ఘటన వివరాలను కమిషనర్‌కు ఈవో నివేదించారు. ఇదే సమయంలో తాము పూర్తిస్థాయిలో ఈ ఘటనపై విచారణ నిర్వహించామని కమిషనర్‌కు తెలిపారు. తమ పరిశీలనలో ఈ కవర్లు ఏపీలోని కర్నూలు జిల్లా డోన్‌లో స్క్రాప్‌లో కొనుగోలు చేసినట్లు తేలిందని కమిషనర్ నివేదించారు.

సుమనశ్రీ కథకు ప్రశంసా పత్రం

అశ్వారావుపేటరూరల్, జూన్1 (ఆంధ్రజ్యోతి): అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని కె.సుమనశ్రీకి కథాపఠనంలో ప్రశంసాపత్రం లభించింది. ఆంధ్రసారస్వత పరిషత్ ఆధ్వర్యంలో అంతర్జాలం ద్వారా శనివారం రాత్రి నిర్వహించిన బాలకథా సమ్మేళనంలో పాల్గొంది. తాను రాసిన గెలుపు అనే కథను చదివింది. విద్యార్థిని చదివిన కథను విన్న నిర్వాహకులు చిన్నారిని మెచ్చుకుని ప్రశంసా పత్రాన్ని పంపారు. కథాశైలి, పఠన విధానం చక్కగా ఉందని ప్రశంసించారు. ప్రముఖ సాహితీవేత్త సిద్దాంతపు ప్రభాకరాచార్యులు వేసవిలో ఈవిద్యార్థినికి శిక్షణ ఇచ్చి కథను రాయించారు.



జామాయిల్ తోట దగ్ధం

జూలూరుపాడు, జూన్ 1(ఆంధ్రజ్యోతి): ప్రమాదశాత్తు జామాయిల్ తోట దగ్ధమైన సంఘటన ఆదివారం జూలూరుపాడులో చోటుచేసుకుంది.జూలూరుపాడులోని సీతారామ క్యాంపు కార్యాలయ సమీపంలో జూలూరుపాడు గ్రామానికి చెందిన యల్లంకి రామయ్యకు చెందిన జామాయిల్ తోటలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సుమారు రెండెకరాలలో మొక్కలు కాలిపోయాయి. సుమారు రెండు లక్షల నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు తెలిపారు.

ద్విచక్రవాహనం చోరీ

వైరా, జూన్1(ఆంధ్రజ్యోతి): వైరా మునిసిపాలిటీ మూడోవార్డు సంతబజార్‌లో మునిసిపల్ కార్యాలయంలోని కంప్యూటర్ ఆపరేటర్ పర్సా వెంకటకృష్ణ ద్విచక్రవాహనం చోరీకి గురైంది. ఈ ద్విచక్రవాహనస్థానంలో వైరాలోనే మరోచోట అపహరించుకొని వచ్చిన ద్విచక్రవాహనాన్ని వదిలి వెళ్లారు. ఆదివారం ఈ చోరీ జరిగింది. వైరాలో వేరే ప్రాంతంలోని భీమార్జునరెడ్డికి చెందిన ద్విచక్రవాహనాన్ని అపహరించుకొని వచ్చి వెంకటకృష్ణ ఇంటి సమీపంలో వదిలేసి అక్కడున్న ద్విచక్రవాహనాన్ని అపహరించుకుపోయారు.

కోయభాషలో ఆహ్వాన పత్రికలు

భద్రాచలం,జూన్ 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఐటీడీఏ పరిధిలోని వివిధ ప్రముఖులకు, వివిధ శాఖల అధికారులకు అవతరణ దినోత్సవ ఆహ్వానపత్రికలు కోయభాషలో తెలుగు లిపి ద్వారా ముద్రించారు. వీటిని అతిథులకు అందించామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. ఆదివారం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం జరిగే రాష్ట్ర ఆవిర్భావ వేడుకల కార్యక్రమానికి సంబందించిన ఆహ్వాన పత్రికలను ఆదివారం అందించారు. పీవో మాట్లాడుతూ సంస్కృతిసంప్రదాయాలు అచార వ్యవహారాలు అంతరించి పోకుండా అలాగే భాషా సంస్కృతిని నేటి యువత అవగాహన కల్పించుకునే ఉద్దేశంతో కోయభాషను ప్రత్యేకంగా గుర్తించడం, మరింత దగ్గరగా గిరిజనుల చెంతకు చేరువ చేసేందుకు కోయభాషలో ముద్రించడం జరిగిందని అన్నారు. అంతే కాక నేటితరం గిరిజన యువత అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. గతఏడాది సైతం ఆహ్వాన పత్రికలను కోయభాషలో ముద్రించి అధికారులకు అందజేశారు.



గోవులను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్



సిబ్బందికి సూచనలు చేస్తున్న డీఎస్పీ అబ్దుల్ రెహమాన్

జూలూరుపాడు, జూన్1(ఆంధ్రజ్యోతి): బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని గోవులను అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ హెచ్చరించారు. ఆదివారం సాయంత్రం జూలూరుపాడులోని ఒంటిగుడిసె క్రాస్‌రోడ్డు సమీపంలో ఏర్పాటుచేసిన పోలీస్ చెక్ పోస్టును ఆయన తనిఖీ చేశారు. రికార్డును పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన బక్రీద్ పండుగ ఉండటంతో గోవులను అక్రమంగా రవాణా చేసే అవకాశం ఉండటంతో దానిని అరికట్టేందుకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పలు ప్రాంతాలలో చెక్‌పోస్టులను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఎక్కడైనా గోవుల రవాణా జరుగుతున్నట్లయితే పోలీసులకు సమాచారాన్ని అందించాలన్నారు. చెక్ పోస్టుల వద్ద పోలీస్‌సిబ్బంది తనిఖీలను ముమ్మరం చేపట్టాలని తెలిపారు.ఈకార్యక్రమంలో జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐ బాదావత్ రవి, ఏఎస్ఐ కోటేశ్వరరావు, కానిస్టేబుల్ కోటి పాల్గొన్నారు.



ముత్యాలమ్మ ఆలయంలో మేయర్ పూజలు



ఖమ్మంసంక్షేమవిభాగం, జూన్1(ఆంధ్రజ్యోతి): నగరంలోని 26వ డివిజన్ ప్రభాత్ సెంటర్‌లోని ముత్యాలమ్మ దేవాలయం ద్వితీయ వార్షికోత్సవంలో మేయర్ పునుకొల్లు నీరజ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఆలయంలో వార్షికోత్సవాన్ని ఆలయ భక్తిమండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానికంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

యంగ్ ఇండియాతో విద్యా రంగంలో కొత్త ప్రమాణాలు



ఖమ్మంఖానాపురంహవేలి, జూన్1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యా రంగంలో కొత్తప్రమాణాలను నెలకొల్పనున్నాయని ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరకొండ సైదులు అన్నారు. ఆదివారం హైద్రాబాద్ ప్రజాభవన్‌లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పెయింటింగ్ ఆర్ట్ చిత్రపటాన్ని బహూకరించి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అగ్రవర్ణ సామాజిక వర్గంలోని పేదల కోసం ఒకే గొడుకు కింద ఏర్పాటు చేస్తున్న పాఠశాలలు సమానత్వం అనే భావన కలిగించే విధంగా ఉన్నాయన్నారు.

త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాల ప్రచారం

ఖమ్మంఖానాపురంహవేలి, జూన్1 (ఆంధ్రజ్యోతి): త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, హిందూజ్ఞాన వేదిక ఖమ్మం కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని మామిళ్లగుడెం, బుర్హాన్‌పురం ప్రాంతాలలో త్రైత సిద్ధాంత భగవత్‌గీత అనుబంధ త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాల ప్రచారం నిర్వహించారు.

ఇంధన దోపిడీ

- అధికారుల సాక్షిగా నెల రోజులుగా కేఎంసీలో ఇదేతంతు..
- వర్షాకాలం ఇంకా రాకముందే డంపింగ్‌యార్డుకు ఆటోలు వెళ్లటం లేదని సాకులు
- ఇంటింటి చెత్త సేకరణలో విఫలం



కేఎంసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన షిఫ్టింగ్ ట్రాక్

ఖమ్మంసంక్షేమవిభాగం, జూన్1(ఆంధ్రజ్యోతి): అధికారుల సాక్షిగా ఖమ్మం నగర పాలక సంస్థలో ఇంధన దోపిడీ జరుగుతోంది. వర్షాకాలం రాకముందే పారిశుధ్య వాహనాలకు ఇబ్బంది కలుగుతోందని ఏకంగా ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయం ప్రాంగణంలోనే షిఫ్టింగ్ ట్రాక్ ఏర్పాటు చేశారు. డివిజన్ల నుంచి డంపింగ్‌యార్డు వరకు ట్రిప్పుల మేరకు పారిశుధ్య వాహనాలకు డీజిల్ కేటాయింపు జరుగుతోంది. కానీ నెల రోజులుగా డంపింగ్‌యార్డుకు వాహనాలు వెళ్లకుండానే కేఎంసీ కార్యాలయంలో పారిశుధ్య చెత్తను షిఫ్టింగ్ చేస్తున్నారు. అంతేకాక డంపింగ్ యార్డు మైలేజీ మేరకు డీజిల్ తీసుకుని, వాహనాలను మాత్రం వెళ్లటం లేదు.

ప్రతీ నెలా రూ.24లక్షల డీజిల్

ఖమ్మం నగర పాలక సంస్థలో 33 ప్రభుత్వ ట్రాక్టర్లు, 45 స్వచ్ఛభారత్ ఆటోలు, 3జేసీబీలు, డోజర్, సెక్షన్ మిషన్, 2డీఆర్ఎఫ్, మహాప్రస్థానం,జనజా,2మొబైల్‌టాయిలెట్స్ బస్సులు, 10ట్యాంకర్లు, లోడర్‌వాహనం, 56 ఫాగింగ్ మిషన్లుకు ఖమ్మం నగర పాలక సంస్థ ద్వారా ప్రభుత్వమే నిత్యం డీజీల్ కొట్టిస్తోంది. అయితే పారిశుధ్య ఆటోలకు వాహనాలకు 1 లీటరు డీజిల్‌తో 7కీమీ దూరం మైలేజీ ప్రమాణికంగా లెక్కిస్తారు.డంపింగ్‌యార్డుకు ఖమ్మం నగరంలోని డివిజన్ల దూరాన్ని బట్టి ట్రిప్పులుగా కేఎంసీ అధికారులు నిర్ణయించారు. డంపింగ్‌యార్డుకు సమీపంలోని డివిజన్లు వాహనాలు 7ట్రిప్పులకు 30లీటర్లు డీజీల్, సుదూర ప్రాంతాల డివిజన్ వాహనాలకు 6ట్రిప్పులకు 30లీటర్లు డిజీల్ కూపన్లు కేటాయిస్తున్నారు. ప్రతీ నెలా కేఎంసీ కార్యాలయం వాహనాలకు రూ.23లక్షల నుంచిరూ.24 లక్షల వరకు డీజీల్ బిల్లులు చెల్లిస్తున్నారు.

అధికారుల కళ్లేదుటే దర్జాగా డీజిల్ దందా

వర్షాకాలం ఇంకా రాకముందే డంపింగ్‌యార్డుకు ఆటోలు వెళ్లటం ఇబ్బందికరంగా ఉందని సాకుతో నెల రోజులుగా ఖమ్మం నగర పాలక సంస్థ ప్రాంగణంలోనే పారిశుధ్య షిఫ్టింగ్ ట్రాక్‌ను వాహనాల డ్రైవర్లు ఏర్పాటు చేశారు. డివిజన్ల నుంచి డంపింగ్ యార్డుకు వెళ్లాల్సిన పారిశుధ్య ఆటోలు కేఎంసీ కార్యాలయం వద్దకు వచ్చి ఆటోలోని చెత్తను భారీ వాహనాల్లోకి షిఫ్టింగ్ చేస్తున్నాయి. ఒక్కోఆటోకు రోజుకు 15 కీమీ నుంచి 18కీమీ వరకు డంపింగ్‌యార్డు వరకు వెళ్లే దూరం తగ్గుతోంది. ఇలా నెల రోజులుగా అధికారుల కళ్లేదుటే కేఎంసీ కార్యాలయంలో పారిశుధ్య చెత్త షిఫ్టింగ్ చేస్తున్న ఆటోల మైలేజీని అధికారులు పరిశీలించటం లేదు. డంపింగ్‌యార్డు ట్రిప్పుల మేరకు డీజీల్ కూపన్లు జారీ చేస్తున్నారు. దీంతో ఒక్కో ఆటోకు సగానికి సగం డీజీల్ మిగులుతోంది. సుమారు రూ.2.5 లక్షల డీజీల్ పారిశుధ్య వాహనాలకు మిగిలినట్లు చర్చ జరుగుతుంది. దీంతో డంపింగ్‌యార్డుకు వెళ్లకుండా కొంతమంది డ్రైవర్లు కేఎంసీ కార్యాలయంలో షిఫ్టింగ్ పాయింట్ వద్దనే గ్రూపులు కట్టి తిష్ట వేస్తున్నారు.

ఇంటింటి చెత్త సేకరణలో వైఫల్యం

సాధారణంగా ఒక్కోఆటో 25కీమీల నుంచి 28కీమీ వరకు డిజీల్ మైలేజీ ఇస్తుంది. పారిశుధ్య వాహనాలు ఇంటింటి చెత్త సేకరణతో జాప్యం జరుగుతోందని 7కీమీ మైలేజీని లెక్కకటిస్తున్నారు. అయితే ఖమ్మంలోని 6వ డివిజన్‌తో పాటుగా అనేక డివిజన్లలో కేఎంపీ పారిశుధ్య డ్రైవర్లు ఇంటింటి చెత్తసేకరణ చేయకుండా వీధుల కూడళ్లలో పారిశుధ్య ఆటోలను ఏర్పాటు చేసి చెత్తను అక్కడకు తీసుకొచ్చి వేయాలని ప్రచారం చేస్తున్నారు. దీంతో నివాసాల నుంచి ద్విచక్ర వాహనాలపై ప్రజలు తీసుకెళుతున్నారు.

ఫిర్యాదులు అందాయి

సాంబయ్య, పారిశుధ్య సూపర్‌వైజర్

6వ డివిజన్‌తో పాటుగా ఇతర డివిజన్లలో ఇంటింటి చెత్తసేకరణ చేయటం లేదని మాకు ఫిర్యాదులు అందాయి. ఖచ్చితంగా పారిశుధ్య వాహనాలు ఇంటింటి చెత్త సేకరణ చేయాలి. డివిజన్ల నుంచి డంపింగ్‌యార్డు వరకు దూరాన్ని బట్టి ట్రిప్పుల మేరకు డీజిల్ కేటాయింపు చేశాం. కేఎంసీలో షిఫ్టింగ్ తత్కాలికంగా ఏర్పాటు చేశాం. దూరాన్ని బట్టి పరిశీలిన చేస్తాం. విచారణ నిర్వహించి చర్యలు తీసుకుంటాం.

సీపీఐ నేలకొండపల్లి పట్టణ కార్యదర్శిగా మారిశెట్టి



నేలకొండపల్లి,జూన్1(ఆంధ్రజ్యోతి):పట్టణ సీపీఐ కార్యదర్శిగా మారిశెట్టి వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. ఆదివారం నేలకొండపల్లిలోని కర్నాటి భవన్‌లో కాశిబోయిన అయోధ్య అధ్యక్షతన జరిగిన పట్టణ మహాసభలో ఈఎన్నిక జరిగింది. కార్యదర్శిగా మారిశెట్టి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా కాశిబోయిన అయోధ్య, షేక్.అబ్దుల్ సలాం ఎన్నికయ్యారు. మహాసభలో పలు తీర్మానాలను ఆమోదించారు.

సేవల ద్వారానే గుర్తింపు

తిరుమలాయపాలెం, జూన్1(ఆంధ్రజ్యోతి): విధి నిర్వాహణలో ఉద్యోగులు చేసిన సేవలు మంచి గుర్తింపునిస్తాయని ఎస్ఐ కూసుపుడి జగదీష్ తెలిపారు. ఆదివారం తిరుమలాయపాలెం పోలీసుస్టేషన్‌లో పని చేసి బదిలీపై వెళుతున్న పున్నయ్య, భద్రాద్రి, హరికృష్ణ, వేణుగోపాల్, శ్రీనివాసరావు, లక్ష్మీ, హరికృష్ణ, సిలారుద్దీన్ బదిలీపై వెళ్లగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. వారిని పూలమాలతో సన్మానించారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని ప్రజలకు నిస్వార్థంగా చేసిన సేవలు గుర్తింపునిస్తాయన్నారు. బాధ్యతగా పనిచేసి మండల ప్రజల మన్ననలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది హరీష్, వెంకన్న, ఉప్పలయ్య, పాల్గొన్నారు.

ఇంటర్ కళాశాలల్లో సమస్యలతో స్వాగతం

- నేటినుంచి ఇంటర్ కాలేజీల పునః ప్రారంభం

ఖమ్మంఖానాపురంహవేలి, జూన్1(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అనేక సమస్యలు ఉన్నాయంటూ పలు విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లితండ్రులు ఎన్నిసార్లు సమస్యలు పరిష్కరించాలని కోరినా అధికారులు పట్టించుకోకపోవటంతో 2025-26 విద్యాసంవత్సరంలో నూతన విద్యార్థులకు సమస్యలు స్వాగతం పలకనున్నాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ల్యాబ్‌లు, మూత్రశాలలు, పాఠ్యపుస్తకాలతోపాటు ఇతర సమస్యలతో గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కుంటున్న విద్యార్థులకు ఈ ఏడాది అదే సమస్యలు ఎదురుకానున్నాయి. గతఏడాది అధ్యాపకులతో ఇబ్బందులు పడిన విద్యార్థులకు ఈఏడాది ఆ సమస్యలు లేవు. ప్రభుత్వం అధ్యాపకులను నియమించినా, సమస్యలను మాత్రం పరిష్కరించలేదు. అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అందించాలని ఎప్పటి నుంచో విద్యార్థులు, వారి తల్లితండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఐనా ఈకోరిక నెరవేరటంలేదని పలువురు విద్యార్థుల తల్లితండ్రులు చెబుతున్నారు. కొన్ని కళాశాలలకు పాత భవనాలు ఉండటంతో వర్షాకాలం అధిక వర్షాలు వచ్చే సమయంలో భవనాలు కురిచి ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు.

131 జూనియర్ కళాశాలలు

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 21, ప్రభుత్వ ఆధీనంలో నడిసే కళాశాలలు 54, ప్రైవేటు కళాశాలలు 56మొత్తం 131 జూనియర్ కళాశాలలు ప్రారంభం కానున్నాయి. కాగా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు అడ్మిషన్ల ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభంకానున్నది. ద్వితీయ సంవత్సర విద్యార్థులకు సోమవారంనుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి. మార్చి30 నుంచి కళాశాలకు వేసవిసెలవులను ప్రకటించిన ప్రభుత్వం జూన్2నుంచి కళాశాలలు ప్రారంభం చేయాలని ఉత్తర్వులు జారీచేసింది.

అనుమతులు ఉన్న కళాశాలలోనే చేరండి

రవిబాబు, డీఐఈవో ఖమ్మం

జిల్లాలో అనుమతులు ఉన్న ప్రైవేటు జూనియర్ కళాశాలలోనే విద్యార్థులు అడ్మిషన్లు పొందాలి. అనుమతులులేని కళాశాలలో చేరి విద్యాసంవత్సరాన్ని వృథా చేసుకోవద్దు. జిల్లాలో ఏ మెడికల్ అకాడమీలకు, ట్యూషన్ పాయింట్లకు అనుమతులులేవు. ఆ కళాశాలలకు ఇంటర్మీడియట్ అనుమతులు లేవు. ఎక్కడైనా అకాడమీలు అనుమతులు ఉన్నాయని చెబితే జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయానికి ఫిర్యాదు చేస్తే, శాఖ పరమైన చర్యలు తీసుకుంటాం.

వంటనూనెల పంటల సాగుకు తోడ్పాటునివ్వాలి

వైరా, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభు త్వం జారీ చేసిన ముడి వంటనూనెల దిగుమతి సుంకం పదిశాతం తగ్గింపు ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని, దేశీయ వంటనూనెల పంట సాగుకు ప్రభుత్వం తోడ్పాటునందించాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. ఆదివారం వైరాలోని బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో సంక్రాంతి పురుషోత్తం అధ్యక్షతన జరిగిన పామాయిల్ సాగు రైతుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటివరకు ముడి వంటనూనెలు దిగుమతి సుంకం 27.5శాతం, రిఫైనరీ ఆయిల్‌పై అన్నిరకాల సుంకాలు కలిపి 37.5శాతం విధించిన కేంద్ర ప్రభుత్వం శుక్రవారం నుంచి ముడి వంటనూనెలపై బేసిక్ దిగుమతి సుంకాన్ని పదిశాతం తగ్గింపుతోపామాయిల్ సాగు రైతులు తీవ్రం గా నష్టపోయే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: వైరా ఎమ్మెల్యే



ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌ను సన్మానిస్తున్న కొండకొడిమ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు

వైరా, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని కొండకొడిమ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లను సకాలంలో నిర్మించుకొని సొంతింటి కలను నెరవేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్‌చైర్మన్ బొర్రా రాజశేఖర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, మునిసిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, నాయకులు నర్వనేని అశోక్, పమ్మి అశోక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వసంత కరుణ, అచ్చాలు, దారెల్లి అశోక్, నూకల రామారావు, దారా జాకోబ్, రామకృష్ణ, కస్తాల రజిని తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కల్యాణ మండపం అధ్యక్షుడిగా కృష్ణ

మధిరరూరల్, జూన్1(ఆంధ్రజ్యోతి): మ ధిరలోని శ్రీ వాసవీ ఆర్యవైశ్య కల్యాణ మం డపం అధ్యక్షుడిగా కురువెళ్ల కృష్ణ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మధిరలోని స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జరిగిన సమావేశంలో కృష్ణను ఎన్నుకున్నారు. గత నాలుగేళ్లనుంచి కల్యాణ మండపాన్ని తీర్చిదిద్ది, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ, కల్యాణ మండపాన్ని అభివృద్ధి చేసి న కురువెళ్ల కృష్ణను ఈసమావేశంలో అభినందించారు. ఈకార్యక్రమంలో మధిర పట్టణ, మండల ఆర్యవైశ్య ప్రముఖులు, వాసవీక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

కాంగ్రెస్ జిల్లా నాయకుడు రామసహాయం



బచ్చోడుతండాలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న నరేష్‌రెడ్డి

తిరుమలాయపాలెం, జూన్1(ఆంధ్రజ్యోతి): సమాజంలోని అర్హులైన నిరుపేదలందరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని జిల్లా కాంగ్రెస్ నాయకుడు రామసహాయం నరేష్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని బచ్చోడుతండాలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. పార్టీలకతీతంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంక్షేమపథకాలు అందిస్తున్నారని తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో పేదలను విస్మరించారని, ఆపార్టీ కార్యకర్తలే సంక్షేమపథకాలు అందించారని నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే నిజమైన లబ్ధిదారులకు అన్ని సంక్షేమఫలాలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అలాగే మండలంలోని సుద్దవాగుతండాలో శనివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బానోతు శ్రీను కుటుంబాన్ని నరేష్‌రెడ్డి పరామర్శించారు ఈమేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అందించిన రూ.10వేలను మృతుడి కుటుంబానికి అందించారు. ఈకార్యక్రమంలో ఉన్నం రాజశేఖర్, రవికాంత్‌రెడ్డి, మురళి, కోటేష్, కిషన్ , బాలు తదితరులు పాల్గొన్నారు.

కల్లూరులో వార్డుల విభజనపై కసరత్తు

కల్లూరు, జూన్ 1 ఆంధ్రజ్యోతి): నూతనంగా కొలువుదీరిన కల్లూరు పురపాలక సంఘ పరిధిలో వార్డుల విభజనపై ఆదివారం అధికారులు కసరత్తు ప్రారంభించారు. కల్లూరు పురపాలక సంఘ పరిధిలో మొత్తం 20 వార్డులుగా విస్తరించగా, దీని పరిధిలో కల్లూరుతో కలుపుకొని వాచ్యానాయక్‌తండా, హనుమతండా, కిష్టయ్యబంజరు, పుల్లయ్యబంజరు, తూర్పులోకవరం, పడమట లోవకరం, కప్పలబంధం గ్రామ పంచాయతీలను విలీనం చేసిన విషయం విధితమే. పురపాలక సంఘ చట్ట ప్రకారం జీవో నెం. 269 ప్రకారం ఆయా గ్రామాల పరిధిలో గల ఓటర్ల జాబితా ప్రతిపాదికన తీసుకొని మునిసిపల్ కమిషనర్ సంపత్‌కుమార్ పర్యవేక్షణటో టౌన్ ప్లానింగ్ అధికారి వలపాల శ్రీనువాసరావు ఆయా గ్రామాల పరిధిలో గల ఓటర్ల జాబితాలను విలీనం చేస్తూ వార్డుల విభజనపై కసతర్తును చేపట్టారు. కాగా ఈ నెల 3 నుంచి పురపాలక సంఘ పరిధిలో గల గ్రామాల్లో అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యటించి సమాచారం తెలుసుకుంటారు. వార్డుల పరిశీలన ప్రక్రియ 19 రోజు నాటికి పూర్తి చేసి, 21వ తేదీ తర్వాత తుది నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందని పురపాలక అధికారి ఒకరు చెప్పారు. వార్డుల విభజనపై అభ్యంతరాలను పరిశీలించి వాటిపై అధికారికంగా తుది ప్రకటన చేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో ఉన్న మేజర్ పంచాయతీ కార్యాలయ భవనంలోనే నూతన పురపాలక కార్యాలయ పాలన సాగుతుంది. కార్యాలయ నామకరణ కూడా పురపాలకంగా మార్పు చేశారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వైరా, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): వైరాలోని రాగూర్ విద్యాసంస్థలకు చెందిన క్రాంతి జూనియర్ కాలేజీలో 2003-2005 హెచ్‌ఈసీ అండ్ సీఈసీ పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం జరుపుకున్నారు. 70 మంది విద్యార్థులు, 15మంది అధ్యాపకులు 20సంవత్సరాల తర్వాత ఈ సమ్మేళనంలో పాల్గొని నాటి మధురస్మృతులను నెమరవేసుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అధ్యాపకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాగూర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, చైర్మన్ వాసిరెడ్డి సునీత, సంక్రాంతి భాస్కర్‌రావు, బోడపట్ల రవీంద్ర, మహ్మద్ రఫీ, మోహన్‌రావు, చంద్రశేఖర్, లింగమూర్తి, వినోద్, నాగలక్ష్మి, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లను సకాలంలో పూర్తి చేసుకోవాలి: ఎంపీడీవో



శంకుస్థాపన చేస్తున్న ఎంపీడీఓ

నేలకొండపల్లి, జూన్1(ఆంధ్రజ్యోతి):లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లను సకాలంలో పూర్తి చేసుకోవాలని నేలకొండపల్లి ఎంపీడీఓ ఎర్రయ్య చెప్పారు. మండల పరిధిలోని భైరవునిపల్లిలో ఆదివారం ఇందిరమ్మ ఇళ్లకు ఎంపీడీఓ శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం అర్హులకు ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇల్లులేని ప్రతీ నిరుపేదకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందన్నారు. సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఎర్రయ్య కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తేజావత్ శివాజి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ శాఖమూరి రమేష్, పంచాయతీ కార్యదర్శి నవ్యశ్రీ, హౌసింగ్ ఏఈ లింగేశ్వర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాలాజీ, నరేష్, బోడి, పీకమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాస్‌లైన్ పార్టీలో చేరికలు

ఖమ్మంరూరల్,జూన్1(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కాచిరాజుగూడెం గ్రామంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసి పార్టీ నుంచి కొన్ని కుటుంబాలు మాస్‌లైన్ పార్టీలో ఆదివారం చేరాయి. మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అప్పారావు, మండల కార్యదర్శి ఉపేందర్, మాధవరావు, కోటయ్య, మోహన్‌రెడ్డి,బాబు, వెంకన్న పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించాలి

ఖమ్మం రూరల్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించాలని సీపీఎం మండల కార్యదర్శి ఊరడిసుదర్శన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో సీపీఎం సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరుహామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు పి.సంగయ్య, నాగేశ్వరరావు, కర్లపుడి వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, బుచ్చి రాములు, ఉదయ్, వంశీ, వసంతరావు, గంగాధర్ పాల్గొన్నారు.

ప్రతీనెల మొదటి ఆదివారం వైద్యశిబిరం

ఖమ్మంరూరల్, జూన్1(ఆంధ్రజ్యోతి): ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలోని వరంల్ క్రాస్ రోడ్డులోని తమ్మినేని సుబ్బయ్య భవనంలో ప్రతీనెలా మొదటి ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి సుదర్శన్ రెడ్డి తెలిపారు. తమ్మినేని సుబ్బయ్య భవన్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. షుగర్, బీపీ వ్యాధిగ్రస్తులైన వారికి నెలకు సరిపడా మందులు కేవలం నెలకు రూ.వందకే అందించడం జరుగుతుందన్నారు. వైద్యులు సీహెచ్. భారవి, సుబ్బారావులచే రోగులను పరీక్షించి వారికి మందులు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వెంకటరమణ, సుబ్బారావు, పావని,సత్యవతి, అశోక్, రమేస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

హోమియో వైద్యుడిని నియమించరూ?

- నేలకొండపల్లిలో నిత్యం 50మంది వరకు రోగుల రాక
- అల్లోపతికి ప్రత్యామ్నాయంగా హోమియో వైద్యం



ప్రభుత్వ వైద్యశాలలో మూతపడిన హోమియో వైద్యుడి గది

నేలకొండపల్లి,జూన్1(ఆంధ్రజ్యోతి):అల్లోపతి వైద్యంతో పాటుగా హోమియో వైద్యం కూడా ఇటీవల వరకు నేలకొండపల్లి సీహెచ్‌సీలో అందుబాటులో ఉంది. కానీ రెండు నెలలుగా నేలకొండపల్లి ప్రభుత్వవైద్యశాలలో హోమియో వైద్యుడు లేక పోవటంతో హోమియో చికిత్స తీసుకుంటున్న రోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. నేలకొండపల్లిలోని ప్రభుత్వ వైద్యశాలలో అలోపతి వైద్యంతో పాటుగా హోమియో వైద్యం సైతం రోగులకు అందుబాటులో ఉంది. 25 సంవత్సరాలుగా హోమియో వైద్యానికి నేలకొండపల్లి వైద్యశాల కేఆర్ఫ్‌గా ఉంది. కానీ ఇటీవల రెండు, మూడు నెలలుగా నేలకొండపల్లి ప్రభుత్వ వైద్యశాలలో హోమియో వైద్యుడు లేక చికిత్స తీసుకుంటున్న రోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటి వరకు నేలకొండపల్లిలో హోమియో వైద్యురాలిగా పని చేసిన డాక్టర్ సంఘమిత్రను హైదరాబాద్‌లోని హోమియో మెడికల్ కళాశాలకు డిప్యుటేషన్‌పై పంపారని సమాచారం. మెడికల్ కళాశాలలో ఇన్‌స్పెక్షన్ పూర్తి అయినప్పటికీ, సదరు వైద్యురాలని తిరిగి వెనక్కి పంపటం లేదని తెలుస్తున్నది. దీంతో డాక్టర్ సంఘమిత్ర వద్ద హోమియో చికిత్స పొందుతున్న వందలాది మంది రోగులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు..

మంత్రి గారూ దృష్టి పెట్టండి...

రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సొంత నియోజకవర్గం పాలేరులోని గుండెకాయ లాంటి నేలకొండపల్లిలోని 30 పడకల వైద్యశాలలో ఉన్న హోమియో వైద్యురాలు డిప్యుటేషన్‌పై వెళ్లి నెలలు గడుస్తున్నా జిల్లా అధికారులు పట్టించుకోకపోవటం ఒకింత ఆశ్చర్యంగా ఉంది. మంత్రి శ్రీనివాసరెడ్డి నేలకొండపల్లి సీహెచ్‌సీపై దృష్టి పెట్టి, సీహెచ్‌సీలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, అదేసమయంలో డిప్యుటేషన్‌పై హైదరాబాద్ హోమియో మెడికల్ కళాశాలకు వెళ్లిన నేలకొండపల్లి హోమియో వైద్యురాలు డాక్టర్ సంఘమిత్రను వెంటనే తిరిగి నేలకొండపల్లికి పంపటానికి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



ఆంధ్రజ్యోతి
● మధిర, ఎర్రుపాలెం, బోనకల్, చింతకాని, ముదిగొండ
● వైరా, కొణిజర్ల, కారేపల్లి, ఏన్కూరు , జూలూరుపాడు
● సత్తుపల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూరు, పెనుబల్లి
ZONE
సోమవారం 2 జూన్ 2025
వైరా-మధిర
సత్తుపల్లి
WYRA, MADHIRA, SATHUPALLY

అధ్వానంగా రహదారులు

» లీకవుతున్న పైపులైన్లు
» పట్టించుకోని అధికారులు
» ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

వైరా, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ, మునిసిపల్ కేంద్రమైన వైరా నడిబొడ్డులోని క్రాస్‌రోడ్డుకు రెండువైపులా మిషన్ భగీరథ పైపులైన్లు లీకై రోడ్డు మొత్తం ధ్వంసమైంది. నిత్యం వేలాది వాహనాల రాకపోకలు జరిగే ఈ రోడ్డులో లీకవుతున్న పైపులైన్లు తద్వారా ధ్వంసమైన రోడ్డుకు మరమ్మతుల గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యారు. దాదాపు సంవత్సరకాలం నుంచి ఇదే పరిస్థితి నెలకొన్నప్పటికీ ఆర్అండ్‌బీ, మిషన్ భగీరథ, మునిసిపల్ అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదనే విమర్శలు విన్పిస్తున్నాయి. 24/7 మిషన్ భగీరథ పైపులైన్లు లీకవుతూ వేలాది లీటర్ల మంచినీరు



లీకవుతున్న మిషన్ భగీరథ పైపులైన్



గుంతలమయంగా మారిన రోడ్డు

వృథాగా పోతుంది. అదే సమయంలో లీకైన నీరు మొత్తం రోడ్డు మధ్యలోకి చేరి గుంతలేర్పడ్డాయి. తరచూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, నిత్యం ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ పైపులైన్లు లీకై ఏర్పడిన గుంతల్లోనుంచే రాకపోకలు కొనసాగిస్తున్నారు. అయినప్పటికీ మరమ్మతులు చేసే విషయంలో ఆర్అండ్‌బీ ఇతరశాఖల అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు.

వైరాలో జాతీయ ప్రధాన రహదారి నుంచి మధిర, జగ్గయ్యపేట వెళ్లే క్రాస్‌రోడ్డుకు రెండువైపులా మలుపుల్లో ఈ మిషన్ భగీరథ పైపులైన్లు లీకవుతున్నాయి. ఆనీరు మొత్తం రోడ్డు మధ్యలోకి చేరి భారీ గుంతలేర్పడ్డాయి. ఈ రోడ్డులోనే ఆర్టీసీ బస్టాండ్ ఉంది. ప్రతిరోజూ 400కుపైగా బస్సు సర్వీస్‌లు ఈ గుంతల్లోనే రాకపోకలు కొనసాగిస్తున్నాయి. గ్రీన్‌ఫీల్డ్ హైవేకు చెందిన భారీ బరువుతో ఉండే వందలాది టిప్పర్లు అలాగే కొత్తగూడెం, సత్తుపల్లి నుంచి వేలాది బొగ్గు లారీలు, యాష్ ట్యాంకర్లు అలాగే జగ్గయ్యపేట నుంచి కొత్తగూడెం, పాల్వంచ, సత్తుపల్లి, ఇల్లెందు తదితర ప్రాంతాలకు వేలాది సిమెంట్ లారీలు నిత్యం రాకపోకలు కొనసాగిస్తున్నాయి. ఎంతో కీలకమైన ఈ క్రాస్‌రోడ్డులోని గుంతలకు మరమ్మతులు చేయడం లేదు. ద్విచక్రవాహన చోదకులు పడిపోతూ గాయాలపాలవుతున్నారు. ఖమ్మం నుంచి వాహనాల రాకపోకలు కూడా ఈ రోడ్డు మీదుగానే జరుగుతున్నాయి. మధిర-జగ్గయ్యపే ట రోడ్డు అభివృద్ధిని రూ.12కోట్లతో చేపట్టి అర్థాంతరంగా నిలిపివేశారు. దాదాపు రెండు ఫర్లాంగుల దూరం రోడ్డు గుంతలమయంగా ఉంది. ఇంత కీలకమైన రోడ్డులో మంత్రులు, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులు గుంతల్లోనుంచే రాకపోకలు కొనసాగిస్తూ మరమ్మతుల కోసం ఎలాంటి ఆదేశాలు జారీ చేయడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా వెంటనే ధ్వంసమైన రోడ్డు గుంతలకు, అలాగే లీకవుతున్న పైపులైన్లకు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే



ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌ను సన్మానిస్తున్న కొండకొడిమ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు

వైరా, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని కొండకొడిమ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లను సకాలంలో నిర్మించుకొని సొంతింటి కలను నెరవేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్‌చైర్మన్ బొర్రా రాజశేఖర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, మునిసిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, నాయకులు నర్వనేని అశోక్, పమ్మి అశోక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వసంత కరుణ, అచ్చాలు, దారెల్లి అశోక్, నూకల రామారావు, దారా జాకోబ్, రామకృష్ణ, కస్తాల రజిని తదితరులు పాల్గొన్నారు.

ఆవిర్భావ వేడుకలకు ముస్తాబైన కార్యాలయాలు



మధిరలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న మండల అధికారులు

మధిరటౌన్/కల్లూరు, జూన్1(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అవతరణ వేడుకలకు సోమవారం మధిర, కల్లూరులోని ప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్ దీపాల అలంకరణతో సుందరంగా ముస్తాబయ్యాయి. మధిరలో స్థానిక శాసనసభ్యుడు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రభుత్వ ప్రాధాన్యాలను, లక్ష్యాలను వివరించనున్నారు. ఏర్పాట్లను తహసీల్దార్ రాంబాబు, మునిసిపల్ కమిషనర్ సంపత్ కుమార్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు పరిశీలించారు.



మురహరిరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి తుమ్మల

ఆళ్ల కుటుంబానికి మంత్రి తుమ్మల పరామర్శ

సత్తుపల్లి, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): సత్తుపల్లి మండలం సదాశివునిపాలెం గ్రామంలో ఆళ్ల మురహరిరావు కుటుంబాన్ని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం పరామర్శించారు. ఆళ్ల మురహరిరావు ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. మురహరి మృతి పట్ల సంతాపం ప్రకటించారు. తుమ్మల వెంట స్థానిక కాంగ్రెస్ నాయకుడు వినుకొండ కృష్ణ ఉన్నారు.

నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి

ముదిగొండ, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని తెలంగాణ రైతుసంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కందుల భాస్కర్‌రావు, కోలేటి ఉపేందర్ కోరారు. ఆదివారం స్థానికంగా వారు మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాలను 75శాతం రాయితీతో రైతులకు అందించాలన్నారు. రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఆర్యవైశ్య కల్యాణ మండపం అధ్యక్షుడిగా కృష్ణ



మధిరరూరల్, జూన్1(ఆంధ్రజ్యోతి): మ ధిరలోని శ్రీ వాసవీ ఆర్యవైశ్య కల్యాణ మం డపం అధ్యక్షుడిగా కురువెళ్ల కృష్ణ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మధిరలోని స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జరిగిన సమావేశంలో కృష్ణను ఎన్నుకున్నారు. గత నాలుగేళ్లనుంచి కల్యాణ మండపాన్ని తీర్చిదిద్ది, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ, కల్యాణ మండపాన్ని అభివృద్ధి చేసి న కురువెళ్ల కృష్ణను ఈసమావేశంలో అభినందించారు. ఈకార్యక్రమంలో మధిర పట్ట ణ, మండల ఆర్యవైశ్య ప్రముఖులు, వాసవీక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఐఎఫ్ఎస్‌లో 55వ ర్యాంకు



గోపినాథ్‌ను అభినందిస్తున్న వెంకటరెడ్డి

మధిరరూరల్, జూన్1(ఆంధ్రజ్యోతి): మధిర భరత్‌స్కూల్ పూర్వవిద్యార్థి అలపాటి గోపినాథ్ ఓసీ కేటగిరిలో 55వ ర్యాంకు సాధించి ఇండియన్‌ఫారెస్టు సర్వీస్(ఐఎఫ్ఎ‌స్)కు ఎంపికయినట్టు భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి తెలిపారు. ఎన్టీఆర్‌జిల్లా రామిరెడ్డిపల్లి చెందిన అలపాటి గోపీనాథ్ మధిర భరత్‌విద్యానికేతన్‌లో ఒకటి నుంచి పదో తరగతి వరకు చదివాడని తెలిపారు. ఆలిండియా లెవల్ ర్యాంకు సాధించినందుకు భరత్ విద్యాసంస్థల డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి సన్మానించారు. ఈకార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శీలం విద్యాలత, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

దేశంలో అసమానతలు సృష్టిస్తున్న మోదీ

» ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు

కల్లూరు, జూన్ 1 ఆంధ్రజ్యోతి) నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో అసమానతలు పెరుతున్నాయని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు అన్నారు. కల్లూరులో ఆదివారం ఏఐటీయూసీ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ 5 శాతం జనాభా కల్గిన కార్పొరేట్, పెట్టుబడిదారులు, బడా వ్యాపారస్తుల సంపద 70 శాతం పెరగగా, మరో పక్క పేద, మధ్యతరగతి కార్మిక వర్గం నుంచి వచ్చిన 50 శాతం మంది సంపదలో కేవలం 3 శాతంతో కేంద్రంలో పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వ అసమానతలను సృష్టిస్తుందని విమర్శించారు. పదేళ్ల బిజెపి పాలనలో పేదరికం 17 శాతానికి పెరిగిందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వేము రాంబాబు, దామాల దయాకర్‌రావు, నాగేశ్వరరావు, తదితరులున్నారు.



మాట్లాడుతున్న రామాంజనేయులు

దేశీయ వంటనూనెల పంట సాగుకు తోడ్పాటునివ్వాలి

» తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



సమావేశంలో మాట్లాడుతున్న బొంతు రాంబాబు

వైరా, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం జారీ చేసిన ముడి వంటనూనెల దిగుమతి సుంకం పదిశాతం తగ్గింపు ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని, దేశీయ వంటనూనెల పంట సాగుకు ప్రభుత్వం తోడ్పాటునందించాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. ఆదివారం వైరాలోని బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో సంక్రాంతి పురుషోత్తం అధ్యక్షతన జరిగిన పామాయిల్ సాగు రైతుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటివరకు ముడి వంటనూనెలు దిగుమతి సుంకం 27.5శాతం, రిఫైనరీ ఆయిల్‌పై అన్నిరకాల సుంకాలు కలిపి 37.5శాతం విధించిన కేంద్ర ప్రభుత్వం శుక్రవారం నుంచి ముడి వంటనూనెలపై బేసిక్ దిగుమతి సుంకాన్ని పదిశాతం తగ్గింపు చేయడం వలన పామాయిల్ సాగు రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువలన దేశీయ వంటనూనెల పంట సాగుకు ప్రభుత్వం తోడ్పాటునివ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు చింతనిప్పు చలపతిరావు, సంక్రాంతి నర్సయ్య, నామా శ్రీనివాసరావు, వడ్లమూడి మధు, యనమద్ది రామకృష్ణ, తోట నాగేశ్వరరావు, రాజేష్ పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

తల్లాడ, జూన్1(ఆంధ్రజ్యోతి): గంజాయి, డ్రగ్స్ వంటి చెడువ్యవసనాల వల్ల యువత నిర్వీర్యమవుతుందని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ అన్నారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన యువచైతన్య సైకిల్‌యాత్ర ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో జరిగిం ది. ఈసందర్భంగా తల్లాడలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సత్తెనపల్లి నరేష్ అధ్యక్షతన జరిగిన సభలో పాల్గొని మాట్లాడారు. రైతుసంఘం నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి, అయినాల రామలింగేశ్వరరావు, గాయం తిరుపతిరావు, నల్లమోతు మోహన్‌రావు, కళ్యాణ కృష్ణయ్య, వ్యవసాకార్మికసంఘం నాయకులు పులి వెంకటనరసయ్య, చట్లానాగేశ్వరరావు సంఘీభావం తెలిపారు. ఈయాత్రలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్, చింతల రమేష్, శీలం వీరబాబు, బొడ్డు మధు, గుమ్మా ముత్తారావు, గడ్డం విజయ్, యర్రా సాయికుమార్, నాగరాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఏన్కూర్‌లో...

ఏన్కూరు, జూన్1(ఆంధ్రజ్యోతి): పాలకుల విధానాల వల్లనే యువత పెడదారి పట్టిందని సీఐటీయూ జాతీయ నాయకుడు మందడపు సాయిబాబు ఆందోళన వ్యక్తంచేశారు. చెడువ్యసనాలు వద్దు...పోరాటాలే ముద్దు అనే నినాదంతో డీవైఎఫ్ఐ చేపట్టిన సైకిల్‌యాత్ర ఆదివారం ఏన్కూరుకు చేరింది. ఈయాత్రకు సీఐటీయూ, సీపీఎం, కార్మిక సంఘాల నాయకులు సంఘీబావం తెలిపారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్కా రామయ్య, , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కరరావు, గిరిజన సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా అధ్యక్షుడు బానోతు బాలాజీ, మండలపార్టీ బాధ్యుడు దొంతబోయిన నాగేశ్వరరావు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్, బషీరుద్దీన్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దొంతిబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



తల్లాడ సభలో మాట్లాడుతున్న బషీరుద్దీన్

కల్లూరులో వార్డుల విభజనపై కసరత్తు

కల్లూరు, జూన్ 1 ఆంధ్రజ్యోతి): నూతనంగా కొలువుదీరిన కల్లూరు పురపాలక సంఘ పరిధిలో వార్డుల విభజనపై ఆదివారం అధికారులు కసరత్తు ప్రారంభించారు. కల్లూరు పురపాలక సంఘ పరిధిలో మొత్తం 20 వార్డులుగా విస్తరించగా, దీని పరిధిలో కల్లూరుతో కలుపుకొని వాచ్యానాయక్‌తండా, హనుమతండా, కిష్టయ్యబంజరు, పుల్లయ్యబంజరు, తూర్పులోకవరం, పడమట లోవకరం, కప్పల బంధం గ్రామ పంచాయతీలను విలీనం చేసిన విషయం విధితమే. పురపాలక సంఘ చట్ట ప్రకారం జీవో నెం. 269 ప్రకారం ఆయా గ్రామాల పరిధిలో గల ఓటర్ల జాబితా ప్రతిపాదికన తీసుకొని మునిసిపల్ కమిషనర్ సంపత్‌కుమార్ పర్యవేక్షణలో టౌన్ ప్లానింగ్ అధికారి వలపాల శ్రీనువాసరావు ఆయా గ్రామాల పరిధిలో గల ఓటర్ల జాబితాలను విలీనం చేస్తూ వార్డుల విభజనపై కసతర్తును చేపట్టారు. కాగా ఈ నెల 3 నుంచి పురపాలక సంఘ పరిధిలో గల గ్రామాల్లో అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యటించి సమాచారం తెలుసుకుంటారు. వార్డుల పరిశీలన ప్రక్రియ 19 రోజు నాటికి పూర్తి చేసి, 21వ తేదీ తర్వాత తుది నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందని పురపాలక అధికారి ఒకరు చెప్పారు. వార్డుల విభజనపై అభ్యంతరాలను పరిశీలించి వాటిపై అధికారికంగా తుది ప్రకటన చేయడం జరగుతుందని తెలిపారు. గతంలో ఉన్న మేజర్ పంచాయతీ కార్యాలయ భవనంలోనే నూతన పురపాలక కార్యాలయ పాలన సాగుతుంది. కార్యాలయ నామకరణ కూడా పురపాలకంగా మార్పు చేశారు.



సమావేశంలో పాల్గొన్న అధికారులు

వెంకట్రామిరెడ్డి సేవలు అభినందనీయం



వెంకట్రామిరెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరా, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): గృహనిర్మాణ శాఖలో 41సంవత్సరాలు పేదల ఇళ్ల నిర్మాణానికి నిర్విరామంగా సేవలందించిన బొగ్గుల వెంకట్రామిరెడ్డి అభినందనీయుడని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ పేర్కొన్నారు. వైరాలోని కమ్మవారి కల్యాణ మండపంలో ఆదివారం బంధుమిత్రులు, ఉద్యోగుల సమక్షంలో వెంకట్రామిరెడ్డికి ఉద్యోగ విరమణ వీడ్కోలు అభినందన సభను నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని వెంకట్రామిరెడ్డి దంపతులను సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ టి.దయాకర్‌రెడ్డి, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్‌చైర్మన్ బొర్రా రాజశేఖర్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతరాములు, నాయకులు కట్ల రంగారావు, సూతకాని జైపాల్, బోళ్ల గంగారావు, మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జున్‌రావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, అసోసియేషన్ నాయకులు గువ్వా రవీందర్‌రెడ్డి, అయిలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్‌ఈలు వెంకటరెడ్డి, రవీందర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ శేఖర్‌రెడ్డి, ఏపీకి చెందిన యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

మధిరటౌన్/ఎర్రుపాలెం/కారేపల్లి/తల్లాడ, జూన్1(ఆంధ్రజ్యోతి): భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మధిర తహసీల్దార్ రాళ్లబండి రాంబాబు, ఎర్రుపాలెం తహసీల్దార్ మన్నె ఉషాశారద, కారేపల్లి తహసీల్దార్ ఎస్.సంపత్‌కుమార్, తల్లాడ తహసీల్దార్ సురేష్‌కుమార్‌లు తెలిపారు. ఆదివారం ఆయా మండలాల్లోని తహసీల్దార్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ జూన్ 3 నుంచి అన్ని రెవెన్యూ గ్రామాల్లో ఈ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈసదస్సులలో రైతుల భూ సమస్యలను దరఖాస్తుల రూపంలో రెవెన్యూ అధికారులకు నేరుగా అందించవచ్చని పేర్కొన్నారు. అర్జీలు ద్వారా వచ్చిన సమస్యలను విచారించి, వాటిని ఆన్‌లైన్‌లో నమోదుచేసి కచ్చితమైన సమాచారం ప్రభుత్వానికి తెలియచేస్తామన్నారు. ఈసదస్సులలో పరిష్కారం లభించనుందని వివరించారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం

వైరా, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): వైరాలోని ఠాగూర్ విద్యాసంస్థలకు చెందిన క్రాంతి జూనియర్ కాలేజీలో 2003-2005 హెచ్ఈసీ అండ్ సీఈసీ పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం జరుపుకున్నారు. 70మంది విద్యార్థులు, 15మంది అధ్యాపకులు 20సంవత్సరాల తర్వాత ఈ సమ్మేళనంలో పాల్గొని నాటి మధురస్మృతులను నెమరవేసుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అధ్యాపకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఠాగూర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, చైర్మన్ వాసిరెడ్డి సునీత, సంక్రాంతి భాస్కర్‌రావు, బోడపట్ల రవీంద్ర, మహ్మద్ రఫీ, మోహన్‌రావు, చంద్రశేఖర్, లింగమూర్తి, వినోద్, నాగలక్ష్మి, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఆర్థిక సహాయం అందజేత

బోనకల్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): బోనకల్, చినబీరవల్లి గ్రామాల్లో ఆదివారం అనారోగ్య బాధిత కుటుంబాలకు సీపీఎం, కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. బోనకల్‌లో గంగుల వెంకటేశ్వర్లు, అంతోటి ఈశ్వరమ్మల కుటుంబాలను గ్రామ సీపీఎం నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు, ఉప్పర శ్రీను, బిల్లా విశ్వనాథం, గద్దె రామారావు, చెన్నా లక్ష్మాద్రి, భూక్యా జాలు తదితరులు పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా చిన్నబీరవల్లి గ్రామంలో పేరబత్తిన కుమార్ కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు గత్తం బాలరాజు, చంద్ర వెంకట్రావు, శివాజీ, సంజీవరావులు ఆర్థిక సాయం అందించారు.

బోనకల్‌లో వైద్య శిబిరం విజయవంతం



మందులను పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

బోనకల్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): బోనకల్ గ్రామంలో ఆదివారం బత్తినేని ఛారిట్రబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు మాట్లాడుతూ అమరజీవి తూము ప్రకాషరావు ఆశయాల స్ఫూర్తిని మనవళ్లు రాకేష్, ప్రకాష్‌లు కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రతి నెల గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజల కోసం ఉచితంగా వైద్య శిబిరాలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరి పూర్ణచందర్‌రావు, దుగ్గి భద్రయ్య, ఆకేన పవన్, యంగల గిరి, కిరణ్, గోపి పాల్గొన్నారు.

క్రీడల పట్ల యువత ఆసక్తి చూపాలి



పోటీలను ప్రారంభిస్తున్న నాగేశ్వరరావు

ఏన్కూరు, జూన్1(ఆంధ్రజ్యోతి): యువత క్రీడల పట్ల ఆసక్తిచూపాలని కళాశాల అభివృద్ధి ప్రదాత ఖమ్మం పట్టణ వైద్యులు శెట్టిపల్లి నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం కళాశాల మైదానంలో ఫ్రెండ్స్‌యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయన్నారు. ఈకార్యక్రమంలో నారాయణమ్మ, బసవమ్మ ట్రస్టు సభ్యులు కడియాల కోటేశ్వరరావు, నరేంద్రబాబు, నరసింహారావు, నాగేంద్రబాబు, పవన్, తరుణ్, గోపి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం మండల కమిటీ ఎన్నిక



ఎన్నికైన నూతన కార్యవర్గం

ముదిగొండ, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): మున్నూరు కాపుసంఘం మండల కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముదిగొండలో జరిగిన సమావేశంలో మున్నూరు కాపుసంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులుగా చెరుకూరి ఉపేందర్, గొట్టేముక్కల ఉపేందర్, ఉపాధ్యక్షులుగా సాధినేని సత్యనారాయణ, వెలమందల సాయిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జాయింట్ సెక్రటరీగా రాయపాటి సతీష్, ట్రెజరర్‌గా వెంపటి రమేష్, ఈసీ మెంబర్లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం గౌరవసలహాదారులు పసుపులేటి వెంకటేశ్వర్లు, వెంపటి నాగేశ్వరరావు, మిట్టపల్లి తిరుమలయ్య, చెన్నంశెట్టి మణికుమార్, వెంపటి ఆదినారాయణ, శ్రీనివాసరావు, గొట్టేముక్కల పిచ్చయ్య పాల్గొన్నారు.